# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 27, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ

జిల్లా కలెక్టర్ డా.బి.గోపి



2లో...

2 లో..




హైకోర్టు ఆదేశాలు

ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వహించ లేమంటున్న యాజమాన్యం

## సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాల్సిందే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని హైకోర్టు తీర్పునిచ్చింది. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించలేమని సింగరేణి యాజమాన్యం డివిజన్ బెంచ్‌ను కోరనుంది. ప్రస్తుతం రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపించిన దరిమిలా అక్టోబర్ మొదటి వారంలోనే ఈసి పర్యటించే తేదీలు ఖరారు అయినందువల్ల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందన్న ఆలోచనతో యాజమాన్యం ఈ మాట చెబుతుంది. సింగరేణి ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల నిర్వహణ కోసం ఉపాధ్యాయులు, బొగ్గు గనుల ప్రాంతంలో శాంతి భద్రతల కోసం పోలీసులు అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందిని పోలీసు సిబ్బందిని కేటాయించలేమని, జిల్లాల నుంచి తమకు సంకేతాలు వస్తున్నాయని యాజమాన్యం ప్రకటిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం ఇబ్బందని కార్మిక సంఘాలు సైతం భావిస్తున్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



2లో...

రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన వేడుకలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఛత్రపత్తి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథున్ని సిపి దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథుడికి బుధవారం రోజున వైభవంగా శోభా యాత్ర నిర్వహించి, నిమజ్జనం చేసుకోవాలని అన్నారు.

## చికిత్స కోసం వచ్చే పెషేంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



2 లో..

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం అకస్మీక తనిఖీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పెషేంట్లకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం గంబీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో మైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.

రెండవ ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని

## పారదర్శకంగా నిర్వహించాలి

పట్టణ అభివృద్ధి కార్యదర్శి సి.సుదర్శన్‌రెడ్డి



2 లో..

# సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాల్సిందే

మొదటి పేజి తురువాయి..

ఎన్నికలు నిర్వహించే వరకు రిజిస్టర్ కార్మిక సంఘాలను సమాన స్థాయిలో చూస్తున్నామని యాజమాన్యం ప్రకటిస్తుంది.

ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించాల్సిందే... హైకోర్టు ఆదేశాలు

గత నాలుగున్న సంవత్సరాలుగా గుర్తింపు సంఘం ఎన్నికలు లేకపోవడంతో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని బొగ్గు గని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రకియను వెంటనే ప్రారంభించాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తూ గతంలో ఇచ్చిన ఆదేశాలను వారు గుర్తు చేస్తున్నారు. కార్మిక యూనియన్ తరుపున న్యాయవాదులు వాధిస్తున్నారు. వరుస పండగుల, అసెంబ్లీ ఎన్నికల మీటింగ్స్ తదితర పనుల వల్ల ఎన్నికలను నిర్వహించలేకపోతున్నామని, అక్టోబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలన్న గత ఉత్తర్వులను వాయిదా వేయాలన్న సింగరేణి యాజమాన్య అఫిడవిట్‌ను హైకోర్టు కొట్టేసినట్లుగా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్నికలను తప్పించుకోవడానికి యాజమాన్యం వివిధ సాకులు చూపడాన్ని ధర్మాసనం తప్పుబట్టినట్లుగా నాయకులు తెలటిపారు. మరో వైపు నేడు డిప్యూటీ చీఫ లేబర్ కమీషనర్ సమక్షంలో సింగరేణి కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం మధ్య చర్చలు జరుగనున్నాయి. ఇందులో ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ రానుంది. రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, ఎన్నికల నిర్వహణకు రెవెన్యూ ఉద్యోగులు, భద్రతా సిబ్బందిని నియమిస్తూ ముందు ప్రకటించిన విధంగా అక్టోబర్ 28న ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో అక్టోబర్ నెలలోపు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఐదు జాతీయ సంఘాలు ఎఐటియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి, సిఐటియు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా సిద్ధమేనంటున్న టిబిజికెఎస్ దాట వేసే ధోరణితో అవలంబిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరు జిల్లాల్లో 12 ప్రత్యేక్షంగా, పురోక్షంగా మరో 12 మొత్తం 25 అసెంబ్లీ స్థానాలకు సింగరేణి కార్మిక



కుటుంబీకుల ప్రభావం ఎన్నికలపై ఉంటుందని అధికార పక్షం అంఛనా వేస్తోంది. గతంలో ఇక్కడ జరిగిన 11, 12 స్థానాల్లో కాంగ్రెస్సే అధికంగా అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ పార్టీ కేవలం మూడు స్థానాలను గెలుచుకుంది. తెలుగుదేశం, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ సైతం ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్, టిడిపి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో గెలిచిన వారందరినీ కారు ఎక్కించుకున్నప్పటికీ సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికలకు రావడానికి అధికార పార్టీ వెనుకా ముందు చూస్తుంది. సింగరేణి ఎన్నికల్లో టిబిజికెఎస్ గెలవకపోతే ఆ ప్రభావం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందని అధికార పార్టీ నాయకులు అంఛనా వేస్తున్నారు. అందుకోసమే ఎన్నికలు సాగనివ్వకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారని ప్రతిపక్ష కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా యాజమాన్యం డివిజన్ బెంచ్‌కు మరోసారి అప్పీలు చేసుకుంటే మరికొంత సమయం కాలయాపన జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు ముందు సింగరేణి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాహసించడం లేదని బహిరంగంగానే కార్మికులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు.

# చికిత్స కోసం వచ్చే పెషేంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. పెషేంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారని, అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయాని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచెలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, లేబర్ రూమ్‌లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. అరోగ్య కేంద్రానికి వచ్చిన పెషేంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం కోసం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్యాణ పనులు పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా



వైద్దారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ఆస్పత్రి పర్యవేక్షకులు డా. మురళీధర్‌రావు, ఆరోగ్య కేంద్ర సూపరిన్‌డెంట్ శ్రీనివాస్, వైద్యులు సృజన్‌లతో పాలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం దేశానికే ఆదర్శం

### కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### సూరారంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎండపల్లి,ప్రభాతవార్త :** దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని,కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబ్కేదర్ విగ్రహాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక,సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు.భారతదేశంలో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ నేతలు 70 ఏళ్లుగా మాయమాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్పా ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వం పనితీరు, పరిపాలనపై మండిపడ్డారు.ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలుగా హామీలు ఇస్తూ ప్రజలను మోసగించడమే వారి లక్ష్యమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.గత పాలకులు జామీను ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారని ఏ కొందరికో ప్రభుత్వ పథకాలు దక్కేవని,అలాంటిది తెలంగాణ పురుడు పోసుకున్నాక రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొందిన వారు రకరకాల వ్యాపారాలు ప్రారంభించి పదిమందికి ఉపాధి కల్పిస్తూ వారు



కూడా వ్యాపారాల్లో దినదినాభివృద్ధి చెందుతున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాబోయే తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళిత సామాజిక వర్గం వారికి ఈ దళితబంధు పథకంతో ఆర్థికంగా ఎదిగేందుకు అందరికీ ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు.వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సూరారం గ్రామస్తులను తెలంగాణ రాష్ట్ర సంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. సూరారం సర్పంచ్ బండారు లచ్చయ్య,ఉమ్మడి వెల్గటూర్,పాలకుర్తి మండలాల ప్రజా పరిషత్ అధ్యక్షురాండ్లు కునమల్ల లక్ష్మిలింగయ్య,వ్యాల్ల అనసూర్య రాంరెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్, వెల్గటూర్ ఎఎంసి చైర్మన్,మాజీ చైర్మన్‌లు పత్తిపాక వెంకటేష్, ఏలేటి కృష్ణారెడ్డి,సింగ రమేష్‌యాదవ్,మెరుగు జాని, వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆకుల సంజీవరావు, బిఆర్ ఎస్ పార్టీ నేతలు పడిదం వెంకటేష్,వెల్గటూర్, ఎండపల్లి మండలాల నేతలలో పాటు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ

మొదటి పేజి తురువాయి..



**కరీంనగర్, ప్రభాతవార్త :** పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీన వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ డా.బీ.గోపి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) 128 జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ధీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వైసునీల్‌రావు, అదనపు కలెక్టర్ ప్రఫుల్, దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, చల్ల హరిశంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్‌ప్రకాష్, కార్పొరేటర్‌లు ఎడ్ల అశోక్, గంధే మాధవి, తోట రాములు, రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్, సంఘ నాయకులు రాచకొండ నరేష్, మైఖేల్ శ్రీను, ఏడవల్లి రమేష్, గుండేటి మల్లీశ్వరి, బీజీగిరి నవీన్, పొన్నాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మొదటి పేజి తురువాయి..

నిమజ్జనం జరిగే మినీ ట్యాంక్ బండ్ వద్ద రెండు భారీ క్రేన్లు ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్, సిఐలు అనిల్, జగదీష్, సత్యనారాయణ, ఎస్ఐ మహేందర్‌తోపాటు ఛత్రపతి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని
# పారదర్శకంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు,మున్సిపల్ పరిపాలన,పట్టణ అభివృద్ధి కార్యదర్శి సి.సుదర్శన్‌రెడ్డి అన్నారు.రెండవ ప్రత్యేక ఓటరు నమోదు 2023లో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల జిల్లాలో ఆయన పర్యటించారు.తొలుత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్లు,బిఎస్ లత,దివాకర్‌లు పరిశీలకులకు స్వాగతం పలికారు.జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమాలు,తదితర అంశాలపై చర్చించారు.అనంతరం పట్టణంలోని 163వ పోలింగ్ కేంద్రం,బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ గ్రామంలోని 57వ పోలింగ్ కేంద్రాలను పరిశీలకులు పరిశీలించి,ఓటరు నమోదు,మార్పులు చేర్పులు,తొలగింపులకు సంబంధించిన రికార్డులు పరిశీలించి,వివరాలను సంబంధిత బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరిశీలకుల వెంట ఆర్డీవో నరసింహమూర్తి,తహశీల్దార్లు నరేష్,మాజిద్,తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు ఇండ్లు కేటాయించాలని బీజేపీ ధర్నా-రాస్తారోకో

**-అంబేద్కర్ విగ్రహా ప్రధాన రహదారిపై బైఠాయింపు**

**-కెటిఆర్, కెసిఆర్‌లకు వ్యతీరేకంగా నినాదాలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని కోరుతూ బీజేపీ నాయకులు ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. గంబీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా ప్రధాన రహదారిపై బైఠాయించారు. అర్హులైన లబ్దిదారులకు మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బుధవారం మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీకి సన్నహాలు జరుగుతుండగా, అర్హులైన పూర్తి స్థాయిలోని లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందచేయాలని కోరారు. అనర్హులకు ఇండ్లు కేటాయించే విధంగా చర్యలు జరుగుతున్నాయని అలాంటిది జరిగిన పక్షంలో అర్హులకు ఇండ్లు అందే వరకు బీజేపీ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఇన్ని ఏళ్లుగా డబుల్ బెడ్‌రూంలు అందించని ప్రభుత్వం కేవలం ఎన్నికలు సమీపిస్తున్నందున కొంత మందికి ఇండ్లు ఇచ్చినట్లు ఇచ్చి చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీపై జరుగుతున్న నిర్లక్ష్య వైఖరిపై మంత్రి కెటిఆర్, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యతీరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ యాదవ్, కృష్ణకాంత్ యాదవ్, మేకార్తి శ్రీనివాస్, మాజీ సెసె డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్, రాజిరెడ్డి, దేవేందర్‌గౌడ్, విగ్నేష్‌గౌడ్, స్వామి, నరేష్, దేవరాజు, బట్టు ప్రవీణ్, రాకేష్, సర్వోత్తం, శ్రీనివాస్ యాదవ్ ఎల్లయ్యలతో పాలు పలువురు పాల్గొన్నారు.

# రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలి

**- అధ్యక్షులు మధుకర్ రెడ్డి**

శంకరపట్నం, ప్రభాత వార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడికల్‌లో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందగలరని పిఏసిసిఎస్ అధ్యక్షులు కేతిరి మధుకర్ రెడ్డి కోరారు. మంగళవారం అధ్యక్షులు మధుకర్ రెడ్డి అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహసభలో 23 - 24 ఆదాయ వ్యయాలను సంఘం సీఈవో వేణుమాదవ్ సభ్యులకు, ఖాతాదారులకు చదివి వినిపించారు. అధ్యక్షులు మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... సంఘం పరిధిలో స్వల్పకాలిక అప్పులు, దీర్ఘకాలిక అప్పులు, వాహనాలకు అప్పులు, చిరు వ్యాపారులకు అప్పులు చేసి ఇవ్వడం జరిగిందని, సంఘం పరిధీలో రైతులకు ఎరువులు, విత్తనాలతో పాటు సంఘం పరిధీలో అందించడం జరుగుతుందని సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు, ఖాతాదారులు సహకార సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు కల్వకుంట్ల సత్యనారాయణ



రావు, చిమిరాల శేషచారి, పోలాడి హనుమంతరావు, బాకారపు రవి, మేడిశెట్టి శ్రీనివాస్, వెంగళ ప్రవీణ్, సమ్మయ్య, పద్మ, స్వరూప, సహకార సంఘం ఖాతాదారులు, ఉద్యోగులు వేణుమాదవ్, వీరస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల కో కన్వీనర్‌గా కర్ణాకర్ రావు

పెగడపల్లి - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ మండల కొన్ని విభాగాలకు కార్యవర్గాన్ని మంగళవారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం ఉత్వర్యులు జారీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల కోకన్వీనర్‌గా మండల కేంద్రానికి మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కర్ణాకర్ రావు, మండల జయింట్ సెక్రటరీగా సామాజిక సేవకులు బత్తుల ప్రధీప్, కస్తూరి శోభన్ బాబు, మండల ఆర్గనైజింగ్ సెక్రటిరిగా వెంగళాయిపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ ఆత్మకూరి చందు, సుద్దపల్లి ఆర్గనైజర్‌గా ఆత్మకూరి లక్ష్మణ్‌లను నియమిస్తున్నట్లు ఉత్తర్యులు జారీ చేశారు

## ఉద్యోగ భద్రత కల్పించాలని కంప్యూటర్ ఆపరేటర్లు సమ్మె నోటిసు

పెగడపల్లి - ప్రభాతవార్త :



పంచాయత్‌రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పని చేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు, గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపిడివోకు ఆపరేటర్లు సమ్మె నోటిసు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నిటిని ప్రభుత్వ వెబ్‌సెట్లలో నమోదు చేస్తూ పంచాయతిరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూన్నామని ప్రభుత్వం స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం లస్మక్కపల్లిలో మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి 90 మంది రోగులు రాగా వైద్యుడు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అంతే కాకుండా వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. సర్పంచ్ సుకాత లక్ష్మణ్, ఎంపిటిసి పద్మలత, ఫార్మసిస్టు అనిల్ తో పాటు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గణపతులకు విరాళాలు అందజేసిన బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని రామకృష్ణపూర్, లస్మక్కపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లోని ఆయా గ్రామాల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మండపాలలో గణపతులు కొలువు తీరగా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఒక్కొక్క మండపానికి మూడు వేలు పంపించగా మండల బిజెపి నేతలు మోటం వెంకటేష్, నరేష్, గెల్లు కుమార్, దాసరాపు రాజు, శ్రీనివాస్, రాకేష్ లు ఉత్సవ కమిటి నిర్వాహకులకు అందజేశారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని రేగుంటకు చెందిన బాల్క శంకర్‌ఱావు అను వ్యక్తిని కులం పేరుతో దూషించగా ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు చేసినట్లు ఎస్సై శ్యాంరాజ్‌నాయక్ మంగళవారం ఒక ప్రకనటలో తెలిపారు. కాగా బాల్క శంకర్‌రావును అదే వార్డుకు చెందిన కలాలి రాజరెడ్డి అన్యే వ్యక్తి భూమి విషంలో తనను కులం పేరుతో దూషించడాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ముత్యంపేటలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని వరద కాలువ సమీపంలో పల్లె మీద జిల్లా పరిషత్ నిధులు 1,50,000 తో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మల్యాల జడ్‌పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎంపిటిసి సామాల రేణుక దేవరాజం, ఉప సర్పంచ్ కుండబత్తిని త్రినాథ్, వార్డు సభ్యులు పైడిపల్లి రామారావు, మర్రి తిరుపతి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ద్విచక్ర వాహనం దొంగతనానికి ప్రయత్నించిన కేసులలో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం దొంగతనానికి ప్రయత్నించిన కేసులలో నిందుతునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విదిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయముర్తి హిమబిందు మంగళవారం తీర్పు తెలిపినట్లు పట్టణ సిఐ ఉపేందర్ తెలిపారు. ప్రాసిక్యూషనన్ కథనం మేరకు పడిగా లక్ష్మణ్ అనే వ్యక్తి కొత్త బస్టాండ్ వద్ద పార్కు చేసిన ద్విచక్ర వాహనం,ఎప్రిల్ 18న ప్రభుత్వ అనుపత్రి వద్ద పార్క చేసిన ద్విచక్ర వాహనం దోంగతనం చేయుటకు ప్రయత్నం చేయగా లక్ష్మన్ పై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మల్యాల గ్రామానికి చెందిన శ్రీరామ్, సిరిసిల్ల బివైనగర్ చెందిన లవన్ టౌన్ స్టేషన్లులో ఫిర్యాదు చేయాగా పోలీసులు రెండు కెసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇందిర నగర్ చెందిన లక్ష్మణ్ అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. విచారణ అనంతరం అధికారి ఎస్ఐ తిరుపతి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ అధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నరేష్ సాక్షులను ప్రవేశ పెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితుడికి సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని టౌన్ సిఐ తెలిపారు.

## ఉరి వేసుకొని గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘు వపట్నం గ్రామానికి చెందిన చిట్యాల నల్ల పోచయ్య(55) గంగా దేవిపల్లి గ్రామ పంచా యతీలో కార్మికుడిగా పనిచేస్తూజీవిస్తున్నాడు. కాగా కొన్ని రోజుల నుండి నల్లపోచయ్యకు ఆరోగ్యం బాగాలేక ఎన్నో ఆసుపత్రులు తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి 8 గంటలకు తన ఇంటి దగ్గర ఉన్న వేపచెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని మరణించాడని అతని భార్య చిట్యాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ మట్టి తరలింపు అడ్డుకున్నాడనే అక్కసుతో......

**-రెవెన్యు గిర్దావార్‌ను చంపుతానన్న వ్యక్తిపై పోలీస్ ఫిర్యాధు**

**- తనకు ప్రాణభయం ఉన్నదంటూ తహాశీల్దార్‌కు సెలవు పత్రం**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం లోని తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున తన ఉద్యోగ విధుల్లో భాగంగా పనిచేసుకుంటున్న సీనియర్ సహాయకులు, ఇంచార్జి గిర్దావర్-1 పూదరి రాజుపై ఓ అపరిచిత వ్యక్తి వచ్చి మట్టి తరలింపును అడ్డుకుంటావా, గిర్దావార్ నువ్వేనా అంటూ దుర్భాషలాడుతూ, చొక్కా గళ్ళాపట్టుకొని ఈడ్చుకుంటూ నువ్ బయటకు రా, నిన్ను చంపుతా అంటూ బెదిరించి తన విధులకు ఆటంక పరిచాడని ఆవేదన చెందుతూ గిర్దావార్ సదరు అపరిచిత వ్యక్తిపై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు పూదరి రాజు తెలిపాడు. గిర్దావార్ తెలిపిన వివరాల ప్రకారం గత శనివారం రోజున పాంబండ సమీపంలోని పగుళ్ళ గుట్ట (గడ్డిబోటి) వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే సమాచారంతో తహాశీల్దార్ ఇప్ప నరెందర్ ఆదేశాల మేరకు జేసీబీ, టిప్పర్‌లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించి సదరు వాహనాలకు 11,500 రూపాయల ఫైన్ విధించడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న అపరిచిత వ్యక్తే కోహెడ మండలంనకు చెందిన రాగుల తిరుపతిగా గుర్తించి అతడిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాధు చేసి, రెవెన్యు కార్యాలయంలో నా విధులను ఆటంక పరచడమే కాకుండా నన్ను చంపుతానని బెదిరించి గళ్ళ పట్టుకున్న వ్యక్తిని కఠినంగా శిక్షించాలని సీనియర్ సహాయకులు, గిర్దావార్-1 పూదరి రాజు కోరుతున్నారు. సంఘటనకు సంబంధించిన సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలాన్ని కూడా ఫిర్యాధు ద్వారా పోలీస్ స్టేషన్‌లో సబ్మిట్ చేశానని, తనకు ప్రాణభయం ఉన్నదని నేటి నుండి విధులకు హాజరు కాలేకపోతున్నాని, నాకు గుండె దడగా ఉన్నదని తెలుపుతూ సెలవు పత్రాన్ని తహాశీల్దార్‌కు అందజేసినట్లు పూదరి రాజు తెలిపారు. దీనిపై ప్రభాతవార్త తహాశీల్దార్‌ను వివరణ కోరగా పూదరి రాజుకు జరిగిన సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలు సేకరించి కలెక్టర్‌కు రిపోర్టు చేయనున్నట్లు తహాశీల్దార్ ఇప్ప నరెందర్ ప్రభాతవార్తకు తెలిపారు.

# ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుతుందని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణం లోని కావేరి గార్డెన్‌లో పెన్షన్ లబ్ధిదారులకు కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ప్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక్క పెన్షన్ రూపంలో వస్తుందని, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా పథకాలు తెలంగాణలో మాత్రమే ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పెన్షన్‌లు వస్తున్నటువంటి నియోజకవర్గం కోరుట్ల అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ గారి నాయకత్వాన్ని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూపవెంకట్రావ్, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ కార్డుల పేరుతో మోసం చేస్తున్న ఎమ్మెల్యే

కోరుట్ల, ప్రభాతవార్త



పెన్షన్ లబ్ధిదారులందరికీ పెన్షన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కోరుట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్థానిక జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్‌దా రులందరినీ మూడు, నాలుగు గ్రామాలకు కలిపి సమావేశ పర్చి పెన్షన్ కార్డులు అందిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కొడుకు ఎన్నికల ప్రచారం కోసం అధికార దుర్వినియో గానికి పాల్పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, జాగిలం భాస్కర్, చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మెయిన్‌రోడ్ ప్రాంతంలోని చాకలీ ఐలమ్మ విగ్రహం వద్ద చాకలీ ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలీ ఐలమ్మ విగ్రహానికి ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ రాజేశ్వర్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో లిటిల్ జీనియస్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని ఈ నెల 25న ఎస్‌జీఎఫ్ పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఖోఖో అండర్ -14 బాలుర విభాగంలో విఘ్నేష్, హరీష్‌లు మొదటి స్థానం పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. అలాగే అండర్-17బాలుర విభాగంలో హర్షిత్ మొదటి స్థానం సాధించారు. కాగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్ కొత్త రాజులు అభినందించారు.

# పలు వినాయక మండపాల వద్ద అన్నదానాలు, ప్రత్యేక పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని కౌండిన్య గౌడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మహిళలకే కుంకుమ పూజలు చేపట్టారు. అలాగే కల్లూర్‌రోడ్‌లోని ఆనంద్‌షాపింగ్ మాల్, శ్రీఆంజనేయస్వామి ఆలయాల వద్ద అన్నదానాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు వార్డులో వినాయకుల వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, తుపాకుల భాజన్న, రంజిత్‌గుప్తా, ఆశన్న, గౌడ సంఘ సభ్యులు పోతుగంటి రవి, బట్టల శేఖర్, పోతుగంటి వెంకటేష్, శ్యామ్, రవి, భీమలింగం, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అత్యపాత్య అసోసియేషన్ కార్యదర్శి ముకేష్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఆత్యాపాత్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా వాసం నవీన్‌కుమార్, కార్యదర్శిగా కొక్కుల రాజేష్, జాయింట్ సెక్రటరీగా వాసాల రాజు, కోశాధికారిగా మహిపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా గౌటి రవీందర్, గంగాసాగర్, రాజేష్, విజ్ఞాన్, కార్యవర్గ సభ్యులుగా వేణు, మల్లికార్జున్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కోరుట్ల నియోజకవర్గంలో బీసీ మహిళకే అవకాశం

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ సారి ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బీసీ మహిళకే పోటీ చేసే అవకాశం కల్పించి, గెలిపిస్తుందని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ప్రిసిడియం చైర్మెన్ డాక్టర్ పుంజాల వినయ్‌కుమార్ అన్నారు. స్థానిక కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు బీసీలను అంటరాని వాళ్లగా, రాజకీయాలకు దూరంగా ఉంచర్నారు. రాజకీయ నాయకులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను భ్రమింపజసి, బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా దళిత బహుజనుల నాయకత్వంలో ప్రభుత్వాన్ని నిర్మించి బీసీ ముఖ్యమంత్రి కింద వర్గాల చేతుల్లో తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ స్థాపించామన్నారు. ఈ సమావేశంలో నాయకులు లింగంపల్లి నరేష్‌లతో పాటూ తెలంగాణ సమాజ కాంగ్రెస పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు కోరుట్ల గురుకుల విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో ఈ నెల 22నుండి 24వరకు నాల్గవ రాష్ట్ర స్థాయి పోటీల్లో పట్టణంలోని గురుకుల విద్యార్థులు బంగారు పతకం సాధించారు. పట్టణానికి చెందిన చైతన్య ఆర్టిస్ట్ సింగల్ గోల్డ్ మెడల్, ట్రెడిషనల్ బ్రాంచ్ మెడల్, ఆర్టిస్ట్ ఫెయిర్ సుశాంత్, హన్షిత్ గోల్డ్ మెడల్, ఆర్టిస్ట్ సింగల్ శ్రీచరణ్ బ్రాంచ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ బండి బాబు, ప్రిన్సిపాల్ ప్రేమలత, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీవైఎస్‌ఎ సెక్రటరీ రాజశేఖర్, సమతలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా - స్కూల్ విద్యార్థుల డీఆర్‌సీసీ సందర్శన

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త




పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో అసెంషన్ హైస్కూల్ విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి, మున్సిపల్ పరిధిలోని డీఆర్‌సీసీ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలను అందించాలని సూచిస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ, పొడి చెత్తను డీఆర్‌సీసీలో ఏ విధంగా వేరుస్తో తెలిపారు. పొడి చెత్తను రీసైక్లింగ్‌కు ఏ విధంగా పంపిస్తారో వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైమస్ లైట్ల ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని గంబీర్‌పూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద రూ. లక్ష 25వేలు, పోసానిపేట్ గ్రామంలోని గంగమ్మ ఆలయం వద్ద రూ. లక్ష 25వేలతో ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి మంగళవారం ప్రారంభించారు. జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, నాయకులు వర్ధినేని నాగేవ్వర్‌రావు, మిట్టపల్లి గంగారెడ్డి, పోతు సిందూజశేఖర్, మల్యాల రమేష్, దాసరి గంగాధర్, మోహన్‌రెడ్డి, అన ంతరెడ్డి, సత్యనారాయణ, దేవేందర్, భాస్కర్, శ్రీనివాస్, నాగయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.మంగళవారం రోజున ఐడివోసిలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పేద వర్గాల ప్రజల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసం అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ అభివృద్ధి పథంలోకి వెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జనార్ధన్,జిల్లా పౌరసంబంధాల అధికారి యన్.భీమ్‌కుమార్,కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు,సీనియర్ సిటిజన్ హరి అశోక్ కుమార్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ తీరు విచారకరం..అనర్హులుగా ప్రకటించడం అన్యాయం

**బిజెపి అధ్యక్షులై గవర్నర్ కాలేదా..?**

**జైకుర్రు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాం భిక్షపతి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరిని గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తే గవర్నర్ తమిళసై తిరస్కరించడం విచారకరమని జైకుర్రు ఎరుకుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాం భిక్షపతి అన్నారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర గవర్నర్ తీరు ఆక్షేపనీయంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చర్యలో జ్యోక్యం చేసుకొంటున్న గవర్నర్ సమస్యలను వివాదాస్పదంగా మారుస్తోందన్నారు.ఇటీవలే ఆర్టీసి ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటిస్తే ఆ ఫైల్‌పై సంతకం చేయకుండా ఉద్యోగులను ఆందోళనలకు గురి చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటాలో కుర్ర సత్యనారాయణ,దాసోజి శ్రవణ్ కుమారులను ప్రతిపాదించి గవర్నర్‌కు పంపిస్తే అనర్హులుగా ప్రకటించి తిరస్కరించిన తీరు బాధకరమన్నారు.ఎరుకుల జాతిని ఎప్పటికీ ఏ ప్రభుత్వం గుర్తించలేదని సిఎం కెసిఆర్ గుర్తించి కుర్ర సత్యనారాయణకు అవకాశం కల్పిస్తే గవర్నర్ నిర్ణయంతో ఎరుకల జాతికి తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీరాం భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు.సేవారంగంలో అనర్హులంటూ గవర్నర్ తిరస్కరించాలని వాస్తవంగా బిజెపి అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళసై రాష్ట్రాలపై సేవచేసిన అనుభవం ఉండి గవర్నర్‌గా బాధ్యతలను చేపట్టారా తమిళసై రాష్ట్రాలపై సేవచేసిన అనుభవం ఉండి గవర్నర్‌గా బాధ్యతలను చేపట్టారా అని ప్రశ్నించారు.మీకోక నీతి మా అట్టడుగు వర్గ జాతికి ఒక నీతికి ప్రదర్శించడం బాధాకరమని శ్రీరాం భిక్షపతి అన్నారు.ఆయన వెంట లోకిని చంద్రమౌళి,దాసరి వెంకటేష్,సుల్తాన్ పోచయ్య, నరసింహులు, గోపి,శ్రీరాం శేఖర్,దాసరి మధుతోపాటు పలువురు ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి భీమా చెక్కు అందజేత

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం తురుకసి నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అలీ జాఫర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున నమోదు చేసిన ప్రమాదభీమా చెక్కును మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని,పార్టీ కార్యకర్తలే సంక్షేమానికి పార్టీ ఆధ్వర్యంలో ప్రమాదభీమా సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూనుగోటి కృష్ణారావు,మండల వైస్ ఎంపిపి పార్లపెల్లి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ నరేంధర్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,సర్పంచులు ప్రభాకర్,మల్లేశం, తిరుపతి,మండల వ్యవసాయ అధికారి పర్లపెల్లి జ్యోతి,ఏఈవో మంజుల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సన్నిధిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

వెల్లటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తాళ్ల కొత్తపేట గ్రామంలో బొడ్రాయి దగ్గర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుడికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు నందినిని శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ద్యావనపెల్లి లక్ష్మిఎల్లయ్య, ఉపసర్పంచ్ ధర్మాజీ సతీష్,వార్డు సభ్యులు కోల చరణ్‌గౌడ్,వెల్కటూరి సతీష్,బిడారి తిరుపతి,ఎండి రియాజ్,గ్రామ యూత్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తూనూర్ గ్రామానికి చెందిన బోడకుంటి శ్రీనివాస్-లాస్య దంపతుల చిన్నారి అయాన్స్ (4 నెలలు) ఇమ్యూనో డిఫిషియెన్సీ డిజార్డర్ (క్రానిక్ గ్రాన్యూ లోమటస్ డిసీజ్) అనే జన్యు సంబంధిత వ్యాధికి గురికాగా మంగళవారం పెరికసంఘం జిల్లా మాజీ అధ్యక్షులు బాల ముకుందం పరామర్శించి చిన్నారి వైద్యానికి తక్షణ ఆర్థిక సాయంగా బాల ముకుందం రూ.5 వేలు,సంగంపెల్లి సర్పంచ్ అంకతి మల్లయ్య రూ.5 వేలు,బీరుసాని గ్రామ సర్పంచ్ కారుకూరి రాధ సత్తయ్య రూ.2500/- ఆర్థిక సాయాన్ని అయాన్స్ తల్లిదండ్రులకు అందజేశారు.ఆర్థిక సాయం చేసిన దాతలకు అయాన్స్ తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరుత రాజన్న,సంఘ సత్తన్న,చిరుత వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ రాందేని కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గొల్లపల్లి మండల నాయకులు మంగళవారం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత,సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,మహిళల చైతన్యానికి,ప్రతీక అయిన చాకలి ఐలమ్మను మనందరం స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి,ఉపసర్పచ్ మారం శేఖర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ప్రజాప్రతినిధులు,కుల సంఘ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**జగిత్యాల వార్త**

## సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల చిత్రపటానికి పాలాభిషేకం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వం ద్వారా 18 కోట్ల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ రామిళ్ల లావణ్య-సనీల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట ధీర వనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను రజక సంఘం మండల శాఖ అధ్యక్షులు మల్యాల కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. జయంతోత్సవాన్ని పురస్కరించుకొని అందరి సమక్షంలో కేక్‌కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విప్లవాగ్నిగా నిలిచి నిజం నవాబు గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాటి సందీప్‌రెడ్డి, నాయకులు రామస్వామి,గంధ్ర శ్రీకాంత్‌రావు,పుట్టపాక రాజయ్య,పుట్టపాక శంకరమ్మ,కాల్వ రమేష్,ఎదునూరి లచ్చయ్య,కొదురుపాక అనిల్,సబ్బు సత్తయ్య,వనపర్తి శంకరయ్య,ఆవునూరి చంద్రయ్య,నల్లూరి మల్లేష్,పుట్టపాక నరేంధర్,లింగంపెల్లి పాపయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్లాస్‌పూర్‌లో వాటర్‌ప్లాంట్ ప్రారంభం..

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో వాటర్ ప్లాంటన్‌ను ప్రముఖ వైద్యుడు చెన్నమనేని వికాస్‌రావు-దీపాలు ప్రారంభించారు. మంగళవారం గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన వికాస్‌రావు అనంతరం మాట్లాడారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా గ్రామాలాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. ఇప్పటికే మండలంలో రెండు ఉచిత అంబులెన్స్‌లను అందించడం జరిగిందన్నారు. వాటి ద్వారా ఆపద సమయంలో బాధితులకు మెరుగైనా వైద్య సదుపాయాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు, ఓపెన్ జిమ్‌లు, ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో కూడా మరిన్ని గ్రామాలకు ఈ సదుపాయాలు ఉండేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ఎల్లవ్వ,ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ మంగళవారం పూలమాల వేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపుపొందిన తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత అని కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని తెలంగాణ రైతాంగ విప్లవానికి చాకలి ఐలమ్మ ప్రతిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు కలికోట శ్రీకాంత్, బి.శ్రీకాంత్, బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, సాంబారి ప్రభాకర్, తిరుమల వాసు, దొనికెల నవీన్, సోరుపాక రమేష్, మహేష్, సుంచు రణధీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మనర్‌లో...**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి గ్రామస్థులు, పెద్ద మనుషులు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ విజయ్, మార్కెట్ డైరెక్టర్ రాజేంధర్, మాజీ ఎంపిపి నీలమ్మ, ఆత్మకూర్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు శ్రీధర్, సురేష్, రజక సంఘ అధ్యక్షుడు రాజేశం, సభ్యులు పెద్ద సత్తమ్మ, గంగారాం, లస్మయ్య, గంగారాజం, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో..**

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌక్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షురాలు నేమూరి లత మంగళవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బద్దం గోపి, నాయకులు నేమూరి సత్యనారాయణ, జెడి సుమన్, శ్రీనివాస్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# నోటీస్ అందజేసిన ఈ పంచాయితీ ఆపరేటర్

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

పంచాయితీ రాజ్ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో 13సం.లుగా పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు, ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్, జూనియర్‌అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షురాలు జాజాల భీమేశ్వరి, మండలాభివృద్ధి అధికారి కట్కం ప్రభు, మండలా పంచాయితీ అధికారి కృపాకర్‌లకు ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్‌లు సమ్మె నోటీస్ మంగళవారం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అందించాలని, ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబంతో ఒకరికి కారుణ్య నియమకం కింద ఉద్యోగం కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కల్పించే అనిన వసతులను, సహ కారంను ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని ఇచ్చిన సమ్మె నోటీస్‌లో తెలిపారు.



# రేషన్ కార్డులో గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించే నిర్ణయం మానుకోవాలి

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



ఈ.కె. వై.సి.పేరిట రేషన్ కార్డులలో గల్ఫ్ కార్మికుల పేర్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించే ప్రయత్నం చేస్తున్నాయని ఇట్టి నిర్ణయాన్ని మానుకోవాలని సామాజిక కార్యకర్త, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘాల ప్రతినిధి బత్తిని రాజగౌడ్ ఫ్లకార్డుతో మంగళవారం తెలియ జేశారు. ఈ మేరకు రాజగౌడ్ మాట్లాడుతూ గల్ఫ్ వలస వెళ్ళిన కార్మికుల పేరు రేషన్ కార్డులో తొలగించకుండా ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని గల్ఫ్ కార్మికులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ.కె. వై.సి.పూర్తి చేయాని గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించకుండా స్టార్ మార్క్ చేయాలని వారు ఇండియాకు తిరిగి వచ్చినప్పుడు అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. రేషన్ కార్డుల నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగిస్తే ప్రభుత్వ పథకాలకు దూరం అవుతారాని గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక మినహాయింపు ఇచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులకు అండగా నిలవాలని కోరారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



పట్టణంలోని దుబ్బవాడలోని ఎల్‌ఎల్‌వై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా (టియుడబ్లూ ్యజెఐజెయు) సభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు.కాగా 22వ వార్డు కౌన్సిలర్, ఆమె కుమారుడు జియా ఉల్ హాక్ ఆహ్వానం మేరకు వినాయక పూజలో పాల్గొన్న ప్రెస్‌క్లబ్ సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు ఆజీమ్, సాజిద్, మహేంధర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కారించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

ప్రజారోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఆరోగ్యవంతమైన తెలంగాణాను నిర్మిస్తున్న ఆశకార్యకర్తల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ పార్క్ ఎదుట వద్ద ఆశ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ పాలనలో శ్రమదోపిడి ఇంకా ఎక్కువ అయిందని ప్రభుత్వ శాఖలన్నింటిలో నిత్యం రాష్ట్రంలో ప్రతి చోట ఉద్యోగులు,శ్రామికులు వారి కనీస హక్కుల కోసం పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. సిఎం కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నాడాని కార్మికులు సమ్మె చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ కార్మికుల సమస్యలు పరిష్కారించని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలు సిఎం కెసిఆర్ చెబుతున ్న కళ్ళబొల్లి మాటలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారాని తెలిపారు.



# మెట్‌పల్లి వార్త



# అందరి విఘ్నాలు తొలగాలి..

**-జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



అందరి విఘ్నాలు తొలగి, సుఖ సంతోషాలతో ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ కోరారు. మంగళవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఈశాన్ పుత్ర మండప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసి, మాట్లాడారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే వినాయకుని దీవెనలు ఉండాలని, అందుకే ముందు పూజలు వినాయకుని చేయడం జరుగు తుందన్నారు. సంప్రదాయాలను,కట్టుబాటులను యువత కాపాడాలన్నారు. వినాయకుని నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బందనర్సయ్యయాదవ్, కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు,నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, తిరుపతియాదవ్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్న చిలువేరి ఉదయ్ ప్రసాద్‌ను వైద్యాధికారి ఉదయ్, సిబ్బంది మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం రోగులకు పండ్లు, ఫలాలను , స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే ఫార్మసిస్ట్ ఉదయ్‌కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంల సిహెచ్‌ఓ విజయ్‌కుమార్, పిహెచ్‌ఎన్ హేమలత, స్టాఫ్ నర్స్, రాజేంధర్, ల్యాబ్ టెక్నిషియన్ నరేష్, ఎఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని వట్టివాగు వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి అటంకాలు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కోరారు. ఆమె వెంట కౌన్సిలర్లు కిషోర్, పురుషోత్తం, గంగాధర్, మున్సిపల్ సిబ్బంది రత్నాకర్ పాల్గొన్నారు.

# చేతివృత్తులు కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బీసి చేతివృత్తులు,కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్థిక మద్దతు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు లక్ష రుపాయాల చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాల మతాల వర్గాల అభివృదికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దళితబందు పూర్తి సబ్సిడితో 10లక్షల ఆర్థిక సహాయం మైనార్టి,బీసి లక్ష రుపాయాల అందించే విధంగా పథకం అమలు చేయడం జరిగిందన్నారు. బీసి కులాల చేతి వృత్తులపై అధారపడి 64 లబ్దిదారులకు చెక్కుల పంపిణి చేయడం జరిగిందని అన్నారు. విడతల వారిగా త్వరలోనే పూర్తి స్థాయిలో కులవృత్తులపై అధారపడి వారి జీవించే లబ్ధిదారులకు లక్ష రుపాయల ఆర్థిక మద్దతు చెక్కులు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ హయాజ్,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ నూతన విగ్రహా ఆవిష్కరణ

**జూలపల్లి,ప్రభాతవార్త :**

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి చిట్యాల ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొని చాకలి చిట్యాల ఐలమ్మ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో పాల్గొన్న వీరానారి చాకలి అయిలమ్మ అని అన్నారు. చాకలి అయిలమ్మ అంటేనే ఒక పోరాటా యోధురాలు బాని సత్వంకు వ్యతిరేకంగా,రజాకార్లకు వ్యతి రేకంగా పోరాటం మొదలుపెట్టి, భూమి కోసం,భుక్తి కోసం సాయిద విముక్తి కోసం పోరాడిన పోరాట యోధురాలని విశనూరు రామచంద్రారెడ్డి పై పోరాడి పోరాటాన్ని కొరసాగించిందని అణచివేత అన్యాయంపై పోరాడిన వీర వినత అని అన్నారు. వారి పోరాటస్ఫూర్తి మన అందరికీ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,విగ్రహ దాత సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు దారబోయిన నరసింహ యాదవ్,గ్రామసర్పంచ్ కంకణాల భారతి



జ్యోతిబాస్,రజక సంఘం అధ్యక్షులు పున్నం రాజయ్య, అరికోళ్ల నాగరాజు,లచ్చయ్య,మావురం స్వామి,శంకర్,లక్ష్మయ్య, డైరెక్టర్లు,వార్డు మెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,రజక కులస్థులు పాల్గొన్నారు.

## అన్నదానం కు విరాళాలు అందజేత

**జూలపల్లి,ప్రభాతవార్త :**



అన్నదానంకు విరాళాలు అందజేత,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం వాడ్కాపూర్ గ్రామంలో వినాయక మండపాల వద్ద జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నరసయ్య, పెద్దపల్లి మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్,కొలిపాక చిరంజీవిలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమానికి వడ్కాపూర్ గ్రామంలో 7 వేల రూపాయలను,ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు జెట్టి సతీష్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామశాఖ డైరెక్టర్ జెట్టి రాజయ్య,అంగడి కమలాకర్,వడ్లకొండ శ్రీను,ఐలయ్య,వీరేశం, రమాదేవి,తిరుపతి,అంతయ్య, గట్టయ్య, రాజేష్,కనకయ్య,శ్రీనివాస్, హరీష్,రవి,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు

**సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ః**

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్‌లో శ్రీ వినాయక యువ మిత్ర మండలి ఆద్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు. సామల సుప్రియ శ్రీనివాస్, ఆడెపు దివ్య, ఎర్రగుంట లలిత, గంగుల రూప, ఎర్రగుంట పవిత్ర, లక్ష్మి, చందన తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్ట మహాగణపతి వద్ద అన్నదానం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎలిగేడు మండలం ధూళికట్ట మహాగణపతి మండపం వద్ద మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో రంగు తిరుపతిగౌడ్, శ్రీకాంత గౌడ్,నరేష్‌గౌడ్,అజయ్,రామానుజన్‌గౌడ్,పులిరాజాగౌడ్,భూసారపు సతీష్, అనిల్‌లు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ఎలిగేడు మండలం రాములపల్లి,లోకపేట,సుల్తాన్‌పూర్ గ్రామాల్లో మంగళవారం మెడికల్ క్యాంపులు నిర్వహించారు. శిబిరాల్లో 153 మందికి పరీక్షలు చేసి ఆరుగురికి రక్త నమూనాలు సేకరించి జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వరరావు,దేవరనేని ప్రభావతి సౌమ్య,డాక్టర్ శ్రావణి,ఏఎన్ఎంలు దేవేంద్ర లతలతో పాటు వేణుమాధవరావులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**-సుద్దాలలో ఐలమ్మ విగ్రహావిష్కరణ**

**-మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్**

**కోనరావుపేట,ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు చెన్నమనేని శ్రీకుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగి విచ్చేసి, మాట్లాడారు. అనగారిన జనం కోసం పోరాటం చేసిన మహా యోధురాలు చాకలి ఐలమ్మ అన్నారు. అందరి బతుకులు బాగుపడాలని నిజాం పై పోరాటం చేసిన ధీరా వనితురాలన్నారు. గత పాలకులు ఆమె చరిత్రను వెలుగులోకి రాకుండా చేశారని, భావి తరాలకు తెలిసేలా కృషి చేయాలన్నారు.అనంతరం విగ్రహాదాతైనా శ్రీకుమార్‌ను రజక సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీటీసీ కాశవేణి మమత, ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, సింగిల్‌విండోవైస్ చైర్మన్ మహేష్, రజక సంఘం అధ్యక్షుడు ఆలువాల అంజయ్య, నాయకులు మహేష్‌యాదవ్,శంకర్,లక్ష్మినారాయణ, బాలరాజు,ఎల్లయ్య,సాసాల రాజు,ప్రేమల, గంగయ్య,గణేష్,విజయ్, రవి, మహేష్,భూమేష్,రజక కులస్తులు,వార్డు సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



భూమి కోసం భక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి చోసం పోరాడిన తెలంగాణ సాయుధ వీరనారీ చాకలి ఐలమ్మ అని 17వ బెటాలియం కమాండెంట్ శ్రీనివాస్ రావు అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సర్ధాపూర్ 17వ బెటాలియంలో ఐలమ్మ చిత్రపటానికి కమాండెంట్ శ్రీనివాస్ రావు పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ అనాటి నిరంకుశ రజాకర్లకు దేశ్ ముఖ్‌లకు వ్వతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో భూపోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.అమే చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాశ్ నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శైలజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డపై సహపంక్తి భోజనాలు చేసిన అంగన్ వాడి ఉద్యోగులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



తమ సమస్యలు పరిష్కరించాలంటు అంగన్ వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సహపంక్తి బోజనాలు చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జెఎసి నాయకురాలు మమత మాట్లాడుతూ రాష్ట్ర జేఎసి పిలుపు మేరకు టిపిన్ బాక్స్‌లో బోజనాలు తీసుకోని రోడ్డుపై బైఠాయించి సహపంక్తి బోజనాలు చేయడం జరిగిందని అన్నారు. ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిపిషన్ కల్పించాలని అన్నారు. ప్రమాద బీమా, హెల్త్ కార్డులు,కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం జేఎసి నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్ వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద అన్నదానం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని వినాయక మండ పంలలో నవరాత్రి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుంకుమ పూజలు, సత్యనారయణ వ్ర తాలు, లింగార్చణ కార్యక్రమాలను మండప నిర్వహకులు నిర్వ హిస్తున్నారు. బుధవారం కంచర వీది హనుమాన్ దేవాలయంలోని హనుమాన్ నవ యూత్ అసోసియోషన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.శాంతినగర్‌లోని ఫ్రెండ్స్ అడ్డ,పెద్దబజార్ హనుమాన్ దేవాలయం,సిదార్ధ నగర్,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రెడ్డి వాడ మండపంలో నిత్య అన్నదానంతో పాటు ముస్లిం సోదరులు అరటి పండ్లలను పంపిణి చేశారు.

# కోతుల దాడులు

- భయాందోళనలో ప్రజలు - ముగ్గురి పై దాడి
- తీవ్ర గాయాలతో అస్పత్రికి - వృద్ధులు, పిల్లలపైనా దాడులు
- బయటకు వెళ్లేందుకు భయపడుతున్న జనం
- కోతుల బారి నుంచి కాపాడాలంటున్న స్థానికులు









**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిన్నటి వరకు కుక్కల దాడులతో భయపడ్డా జనాలు, ప్రస్తుతం కోతుల దాడులతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. కొందరు వ్యక్తులు ఎక్కడి నుంచో తీసుకవచ్చిన కోతులను గ్రామ శివారులో విడిచిపెట్టిపోవడంతో స్థానికులకు కోతుల బెడద తీవ్రమైంది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నిత్యం కోతుల బెడదతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. బయటకు వెళ్లెందుకు బయట పడుతున్న జనం, కోతుల బారిన నుంచి గ్రామాన్ని కాపాడాలిన అధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికే ముగ్గురి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వృద్దులు, చిన్నపిల్లలకు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పొద్దంత కోతుల నుంచి వస్తువులను కాపాడుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోకి చొరబడి తినే పదార్థాలతో పాటు వస్తువులను ఎత్తుకెళ్లుతున్నాయి. ఇంటి పేరిట వేసిన కూరగాల సాగులను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయి. ఇంటి పైకి ఎక్కి పెంకులను తొలగిస్తున్నాయి. అంతేకాకుండా పంట చేనులను సైతం ధ్వంసం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గ్రామంలో ఏదో ఒక చోట కోతులు దాడులకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంటుంది. బయటకు వెళ్లె సమయంలో సైతం చేతిలో కర్ర సాయంతో పోయే పరిస్థితి నెలకొందంటే, పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థమవుంతుంది. కిరాణం దుకాణాలతో పాట హోటళ్లు సైతం మూసివేసుకునే పరిస్థితికి చేరుకున్నాయి. లేకుంటే దుకాణాల్లోకి చొరబడి వస్తువులను ఎత్తుకెళ్లతున్నాయి. అడ్డు చెప్పె ప్రయత్నం చేస్తే దాడులకు పాల్పడుతున్నాయి. గత నెల రోజులుగా కోతుల బెడదతో స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకవెళ్లిన ఫలితం లేకుండా పోయింది. కాగా రెండు రోజుల్లో గ్రామానికి చెందిన ఎరవేల్లి దేవయ్య, ఉప్పుల దేవయ్యలు అనే ఇద్దరి వృద్ధుల పై దాడులు చేసి, తీవ్రంగా గాయపరిచాయి. కోతుల బారి నుంచి గ్రామానికి కాపాడాలంటూ ఉపసర్పంచ్ ఎరవెళ్లి నాగరాజు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి, వెంటనే కోతులను గ్రామం నుంచి అటవీ ప్రాంతానికి తరలించాలని కోరారు. దీని పై సానుకులంగా స్పందించిన ఖీమ్యానాయక్ త్వరలోనే చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. త్వరగతిన కోతుల బారిన పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సినిమా హీరో ప్రత్యేక పూజలు

- జమ్మికుంటలో సినిమా షూటింగ్ సందడి




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రముఖ తెలుగు చిత్ర నటుడు సినిమా హీరో సుమన్ ఆయన అనుచరులు మంగళవారం జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ నేత దేశిని కోటిలు స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ కాటన్ వ్యాపారి ఇంట్లో అమ్మ ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మాణం అవుతున్న తెలుగు చిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్నారు. తొలుత సినిమా షెడ్యూల్‌ను డాక్టర్ సురంజన్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. సినిమా దర్శకుడు జిఎస్ గౌతమ్ కృష్ణ, ప్రొడ్యూసర్, నటులు బత్తిని కీర్తి లతగౌడ్ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో హీరో చొప్పదండి శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ కుమారుడు దీక్షిత్ నటిస్తున్నారని, దర్శకుడు గౌతమ్ కృష్ణ వెల్లడించారు. క్రైమ్ సస్పెన్స్ కథాంశంతో కూడుకున్న ఈ సినిమా షూటింగ్ పూర్తికావచ్చిందని, నటుడు సుమన్ సంబంధించిన ముఖ్య ఘట్టాలను జమ్మికుంటలో చిత్రకరిస్తున్నామన్నారు. సినిమా షూటింగ్ జరుగుతున్న విషయం పట్టణంలో దావనంగా వ్యాపించడంతో హీరో సుమన్ ఇతర సినీ అర్టిస్టులను చూడడానికి జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ నిర్వహకులు ఎలిమిండ్ల రాజేంద్రప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఎదూలపురం అశోక్‌లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# విహారయాత్ర మానసిక ప్రేరణను పెంచుతుంది

- జిల్లా కలెక్టర్ డా.బీ.గోపి
- అంధుల, బధిరుల విద్యార్థుల విహారయాత్రకు జెండా ఊపి ప్రారంభం
- బధిరుల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటిన కలెక్టర్

**కరీంనగర్, ప్రభాతవార్త :** విహారయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు మానసిక ప్రేరణ పెంచడంతో పాటు చరిత్రపై అవగాహన కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా.గోపి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27ను పురస్కరించుకుని మంగళవారం ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులకు జిల్లా పర్యాటక శాఖ ఆద్వర్యంలో చేపట్టిన విహార యాత్రను జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లా లో అద్భుతమైన చారిత్రక సంపద ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, అదేవిధంగా తీరిక సమయాల్లో కుటుంబసమేతంగా పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తే మానసిక ఆరోగ్యం కూడా మెరగవుతుందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. దివ్యాంగుల ఫించన్‌లు అందరికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవమును ప్రతి సంవత్సరం ఒక్కొక్క సందేశంతో



నిర్వహించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఈ సంవత్సరం టూరిజం అండ్ గ్రీన్ అన్వెస్ట్మెంట్ అనే అంశంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నేటి విహారయాత్రలో ఎలగందుల కోటాను సందర్శించి హెరిటేజ్ వాక్‌ను నిర్వహించిన అనంతరం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దర్శనం, కరీంనగర్‌లో బోటింగ్, ఉజ్వల పార్కులను విద్యార్థులు సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, హెరిటేజ్ డిపార్టుమెంట్ ఎన్.సాగర్, జిల్లా యువజన అవార్డు గ్రహీతలు ఏ.కిరణ్‌కుమార్, గజ్జెల అశోక్, అంధుల, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్స్ ఏ.నాగలక్ష్మి, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజారాంపెల్లి ఆదర్శనగర్ యూత్ గణపతిని దర్శించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాజారాంపెల్లి ఆదర్శనగర్ యూత్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంత్రి రైతుల పాడిపంటలు బాగా పడాలని యువకులు విద్యలో రాణించాలని వినాయకుని కోరుకోవడం జరిగింది. ఇందులో భాగంగా సంగ రమేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్లా కృష్ణ, ఉపాధ్యాక్షులు అనిల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు సమంతుల సాగర్, ఎదుల మనిదీప్‌యాదవ్, మండల శ్రీనివాస్, నేరెళ్ల మల్లేష్, ఎదుల గోపాల్, నేరెళ్ల విగ్నేష్, ఈరు రాకేష్, మండల సాయికుమార్, లక్ష్మణ్, మంతెన సురేష్, బిఆర్ఎస్ పార్టీప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** వినాయక నిమజ్జనోత్సవానికి కట్టదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ తెలిపారు. మంగళవారం పట్టణ శివారు ప్రాంతంలోని వట్టి వాగు వద్ద వినాయక నిమజ్జనానికి ఏర్పాటు చేస్తున్న పనులను సంబంధితాధికారులతో కలిసి ఎస్పి పరిశీలించారు. ఈ మేరకు జిల్లా ఎస్పి మాట్లాడుతూ గణేష్ నిమజ్జంను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని శోభయాత్ర మార్గాల్లో, నిమజ్జనం జరిగే ప్రాంతంలో సిసి కెమెరాలను, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండల నిర్వహకులు, నిమజ్జనం చేయుటకు వచ్చే ప్రజలు పోలీస్ వారి సూచనలు పాటించి ఎలాంటి అంతరం లేకుండా గణేష్ నిమజ్జనం చేసుకోవాల్సిందిగా కోరారు. ఆయన వెంట ఆర్డీఓ వినయ్, డిఎస్పి రవీంధర్‌రెడ్డి, సిఐ లక్ష్మినారాయణ, మున్సిపల్ చైర్మెన్ సుజాత, కమీషనర్ జగదీశ్వర్, ఎస్సైలు ఉమాసాగర్, శ్యామ్‌రాజ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకే రక్తదాన శిబిరం

- అక్టోబర్ 2న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న మంత్రి తన్నీరు హరీష్ రావు
- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను సిపి రెమా రాజేశ్వరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, తలసేమియా, సైకిల్ సెల్ అనీమియా, డెంగ్యూ వ్యాధి గ్రస్తులకు రక్తం చాలా అవసరమని, వారికి సహాయం కోసం పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని 6500 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలోని 21 జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ ఆసుపత్రులకు రక్తం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరు కానున్నారని, అదేవిధంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతారని, మెగా రక్త దాన శిబిరంలో రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో, యువతీ, యువకులు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ క్యాంప్‌ను అక్టోబర్ 2న ఉదయం 7గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్, సిఐలు అనిల్, జగదీష్, సత్యనారాయణ, పిస్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస రావు, రెడ్ క్రాస్ కరీంనగర్ జిల్లాచైర్మన్ కేశవ రెడ్డి, పడాల రవి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ తదితరులున్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** నవరాత్రులు పూజలందుకున్న గణనాధుడు నిమజ్జనానికి తరలి వెళ్తున్నందున ఏర్పాట్లు ఏ మేరకు చేశారో తెలుసుకునేందుకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి చింతకుంట కెనాల్, కొత్తపల్లి, చెరువు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఏర్పాట్లు నత్తనడకన నడుస్తున్నాయని ఇంతవరకు క్రేన్‌లు రాలేదని, విగ్రహాల సంఖ్య పెరిగినందున క్రేన్‌ల సంఖ్య పెంచాలని అన్నారు. దారి పొడువునా మంచి నీళ్ళ స్టాళ్ళు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రవణ్‌నాయక్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామిగౌడ్, కంకణాల అనిల్‌కుమార్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, పొరండ్ల రమేష్, మామిడి సత్యనారాయణరెడ్డి, పెద్దిగారి తిరుపతి, జిలకర రమేష్, మహ్మద్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ రాసిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలి

### - డీహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి లక్ష్మన్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీలో గ్రూప్‌ల పరీక్షలు రాసిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నష్టపరిహారం కింద రూ.5లక్షలు చెల్లించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అనేక కష్టాలకు ఓర్చుకుని కోచింగ్ సెంటర్‌లలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చదివి గ్రూప్ పరీక్షలు రాస్తే లీకేజీల మూలంగా అవి రద్దు కావడంతో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు రోడ్డును పడే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అప్పులు చేసి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఏడాది రూ.2,85,000ల మంది గ్రూప్‌న సరాశారని, అలాగే ఈ సంవత్సరం 2,33,000ల మంది గ్రూప్స్ రాశారని అవి రద్దు కావడంతో వారు అనేక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఈ అసమర్ధ ప్రభుత్వ మూలంగా లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. టీఎస్పీఎస్సీలో లీకులకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. పేపర్ లీకులకు ఎవరికి సంబంధాలు ఉన్నాయో వెంటనే సీబీసీఐడీ చేత విచారణ చేపించి అరెస్టు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులను ఆదుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి, జిల్లా అధ్యక్షుడు గంగిపల్లి శంకర్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మంద సుదర్శన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి మొగురం రమేష్, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు తలారీ సుధాకర్ పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామచెరువులో జరిగే గణేష్ నిమజ్జనానికి అధికారులు భారీ ఏర్పాట్లను పూర్తిచేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి గణనాథుని వేడుకున్నారు. బుధవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా కరీంనగర్ పట్టణంలో నుండి మానకొండూర్, తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నుండి వందలాది విగ్రహాలు మానకొండూర్ చెరువులో నిమజ్జనం చేసేందుకు తరలిరానున్న దృష్ట్యా జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ఆధేశాల మేరకు మానకొండూర్ చెరువు కట్టవద్ద ఏర్పాట్లను పూర్తిచేశారు. చెరువుకట్టపై, భారీ మూడు క్రేన్స్, విద్యుత్ దీపాలు, ప్రధాన రహదారికి ఇరువైపుల భారీ గేట్లు, ఉచిత వైద్యశిభిరం, త్రాగునీరు, చెరువులో గజ ఈతగాల్లను, రిస్కిటీం, అగ్నిమాపక శాఖ, భారీ పోలీస్ బందోబస్తు, కళాబృందంతో పాటు పలు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. మానకొండూర్‌లో నిర్వహించే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. గణేష్ నిమజ్జనం రోజున ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా దారిని మల్లించినట్లు అధికారులు తెలిపారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు భక్తులు సహకరించాలని అదికారులు కోరారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

### - డీజేలు పెడితే కేసు నమోదు -మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్



**మానకొండూర్, ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు భక్తులు ఉపవాసాలు ఉంటూ ప్రత్యే వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణేష్ శోభయాత్రలో డీజేలు పెట్టిన, టపాకాయలు పేల్చిన ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చర్యలు తీసుకొని కేసును నమోదు చేస్తామని హెచ్చరించారు. మానకొండూర్ చెరువుకట్ట వద్ద గణేష్ నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా దారి మళ్లించామని వాహనదారులు సహకరించగలరని తెలిపారు. మానకొండూర్ చెరువులోకి గణేష్ నిమజ్జనం కోసం కరీంనగర్ పట్టణ కేంద్రంలో నుండి తిమ్మాపూర్, మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నుండి వందలాది విగ్రహాలు తరలిరానున్నాయని తెలిపారు. గణేష్ భక్తులు నిమజ్జనం వద్ద పోలీసులకు సహకరించాలని కోరారు. గణేస్ శోభయాత్రలో అధికారులు సూచించిన విబంధనలు పాటిస్తూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ముగించుకోవాలన్నారు.

## స్వచ్ఛత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుంది

### - ప్లాస్టిక్, పాలిథిన్ కవర్ల వాడకాన్ని క్రమేపి తగ్గించాలి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని, ఇంటి పరిసరాల్లో, వీధుల్లో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ప్లాస్టిక్ బ్యాగులను, పాలిథిన్ కవర్ల వాడకాన్ని క్రమేపి, క్రమేపి తగ్గించాలని సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణలు చిగురుమామిడి గ్రామస్థులను కోరారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది సేకరించే తడి, పొడిని చెత్త బుట్టల ద్వారా తమ ఇంటి పరిసరాల్లో ఉండే చెత్తను జీపీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రం బస్టాండు ఆవరణంలో మంగళవారం రోజున గ్రామస్థులకు పరిశుభ్రతపై ఆవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ గొల్లపల్లి సత్యం, వార్డు సభ్యులు నారాయణపురం సౌజన్య, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## జిల్లా గ్రంధాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అని అన్నారు. మహానీయుల జయంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం వలన వారి జీవిత చరిత్రలను భావి తరాలకు ఆదర్శంగా తెలియచెప్పేలా చేయగలం కాబట్టి గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి సీఎం కేసిఆర్‌కు, మంత్రి గంగుల కమలాకర్‌కు ప్రత్యేక ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన వీర వనిత అని, వారి ఆశయ ఆసధనలో భాగంగానే తెలంగాణ రాష్ట్రాన్ని మనం సాధించుకున్నామని అన్నారు. వారి జీవితం నేటి మహిళా లోకానికి నేటి తరాలకు ఆదర్శం అని అన్నారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రపై విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి అనిశెట్టి సరిత, గ్రంధాలయ సిబ్బంది సరితరెడ్డి, మల్లయ్య, గౌతమి, కిషన్, రవి, పవన్, సుమన్, లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి నరేష్‌రెడ్డి, బొంకూరి మోహన్, రజ్జు పాల్గొన్నారు.

## డిగ్రీ 2వ సెమిష్టర్ పరీక్షలు ఫలితాలు విడుదల

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** శాతవాహన విశ్వవిద్యాలయం ఆగష్టు -2023లో నిర్వహించిన డిగ్రీ -2 సెమిష్టర్ (ఆర్19 రెగ్యులర్) ఆగష్టు 2023 (బీ.ఏ, బికాం, బీఎస్సీ, బీబీఎం, బీఏఎల్) సంబంఇంచిన పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశామని పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎస్వీ రంగప్రసాద్ తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. శాతవాహన. ఏసీ.ఇన్, హెచ్‌టీటీపీ://103.119.113.107:82లో చూసుకోవచ్చునని పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన బీసీ నాయకులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాము, జిల్లా ప్రధాన కార్దయర్శి దొగ్గలి శ్రీదర్‌లు మాట్లాడుతూ .. తెలంగాణ సాయుధ పోరాటం బీసీ మహిళా అయిన ఐలమ్మ పోరాటం వెలకట్టలేనిదని అన్నారు. సరైన అక్షరాస్యత లేని సమయంలో కూడా ఒక మహిళా నైజాం సైన్యానికి భపడకుండా వీరోచితంగా పోరాటం చేసిందని అన్నారు. ఈ నాటి యువతి, యువకులు ఐలమ్మ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్‌చారి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి జీఎస్ ఆనంద్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ, గాజే ప్రద్యోత్, బోయిని ప్రశాంత్, బియ్యని తిరుపతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులు బాగుంటేనే మున్సిపాలిటీ బాగుంటుంది

**మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేసే కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే జమ్మికుంట పట్టణం బాగుంటుందని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటిలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయాల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలు చేసిన వారిలో పారిశుద్ధ్య కార్మికులు ముందు వరుసలో ఉన్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాళ్ళ ఆరోగ్యాలు బాగుంటే మన జమ్మికుంట బాగుంటుందన్న ఉద్దేశ్యంతో హెల్త్ క్యాంపు లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు రావికంటి రాజు, శ్రీహరి, బొంగోని వీరన్న, మేడిపల్లి రవీందర్, దేశిని రాధ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, సిహెచ్‌వో శంకర్ రెడ్డి, హెచ్ఎస్ స్వరూప, రాధాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# పిఎఫ్ మీ ముంగిట... అవగాహన శిబిరాలు

**- రీజనల్ కమీషనర్ తానయ్య**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రాంతీయ కార్యాలయం కరీంనగర్ రీజన్‌లో బుధవారం సెప్టెంబర్ 27న ఉదయం 9.00గంటల నుండి సాయంత్రం 5.45 నిమిషాల వరకు ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో ఎంపిక చేసిన కేంద్రాలలో పిఎఫ్ మీ ముంగిట అవగాహన శిబిరాలలో ఔట్‌రిచ్ ప్రొగ్రాం నిర్వహిస్తున్నట్లు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ తానయ్య హుజురాబాద్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమం ఒకే రోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. కరీంనగర్ పట్టణంలోని కమిటీ హాల్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, మల్కాపూర్ రోడ్‌లో నిర్వహించడం జరగుతుందన్నారు. పెద్దపల్లిలో చైతన్యజ్యోతి సహకార జిల్లా సమాఖ్య కార్యాలయంలో సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో, మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో, కొమురభీం అసిఫాబాద్ గ్రామ పంచాయితీ కార్యాలయం తిరియాని, కొమురం భీంలో ఆదిలాబాద్ గ్రామపంచాయితీ కార్యా లయం నార్మూర్‌లో, నిర్మల్ గ్రామపంచాయితీ కార్యాలయంలో, పెంబిలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరగుతుం దని కమీషనర్ పేర్కొన్నారు. భవిష్య నిధి యాజమాన్యాల కింద పనిచేస్తున్న వారు మిల్లులలో, ప్రైవేట్ విద్యా సంస్థలలో, సినిమా థియేటర్లలో, బీడి కార్మిక కుటుంబాలకు భవిష్యనిధి సంస్థ కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని కమీషనర్ తానయ్య తెలిపారు. కొద్ది రోజుల్లో హుజురాబాద్ పాత తాలుకా పరిధిలోని జమ్మికుంట వ్యాపార కేంద్రంలో ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.



# గణపతి మండపాలను దర్శించుచుకున్న విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

**- చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి**

కమలాపూర్, ప్రభాతవార్త:

కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం, గుండేడు, మ ర్రిపల్లి, వంగపల్లి, పంగిడిపల్లి గూడురు ప్రాంతాలలో ప్రతిష్టించిన గణపతి మండపాలను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మర్రిపల్లి గూడెంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన అనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడ లాడించిన వీరనారి ఐలమ్మ అని కౌశిక్ రెడ్డి కొనియాడారు. ఈ భూమి నాది, పండించిన పంట నాది, తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు.. అని సాయుధ రైతాంగ పోరాటం చేసిన వీర వనిత, సామాజిక ఆధనిక పరిణామానికి నాంది పలికిన యోధురాలు ఐలమ్మ అని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద చిత్ర పనికి పూల మాలవేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో మడేల్ యూత్(రజక)ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, కృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి మల్లమ్మ సాయిలు దంపతులకు 1895 సెప్టెంబర్ 26న ఐలమ్మ జన్మించారని తెలిపారు. పేదల పక్షాన పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నడిగొట్టు శంకర్, బొడ్డు నరేష్, బొడ్డు ఐలయ్య, కోశాధికారి వేల్పుగొండ సంపత్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, చేర్ల శ్రీనివాస్, గంగిపల్లి ఉపసర్పంచ్ తాలపెల్లి సంపత్‌గౌడ్, అంజిత్‌రావు పాల్గొన్నారు.

# మానకొండూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం

మానకొండూర్, ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి అయిన ప్రైవేట్ కళాశాల పక్కనే ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల మధు, నెల్లి శంకర్, గోపాల్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, గోశెట్టి సత్యనారాయణ, సందీప్, భక్తులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి, మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట, ప్రభాత వార్త:



నేడు జరగబోయే వినాయక నిమజ్జనం నాయిని చెరువు ప్రదేశంలో ఏర్పాట్లను ఏసిపి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావులు పరిశీలించారు. వినాయక నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని వారు నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజని, సిఐ బర్పాటి రమేష్, కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్ పొనగంటి రాము, ఆర్ఐ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి వేల్ఫేర్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రామ్మూర్తి గౌడ్ కి సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రామ్మూర్తి గౌడ్ నూతంగా బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు రామూర్తి గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరితో కలుపుకుపోయే గుణం, తప్పును ఎదిరించే తత్వం ఉన్న దాసరి రామ్మూర్తి రానున్న రోజులలో మరిన్ని గొప్ప గొప్ప పదవులు పొందాలని కోరుకుంటాన్నానని అన్నారు. ఈ సందర్భంగా దాసరి రామ్మూర్తి మాట్లాడుతూ.... నాకు ఎప్పుడు వెన్నుతట్టి ప్రోత్సహించే మిత్రుడిగా ఉంటూ, నాకు సన్మానం చేసిన ఎర్రబెల్లి సంపత్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐల మ్మ జయంతి జరుపుకోవడం కాకుండా వారి ఆశయాలు కొనసాగించాలని అన్నారు. వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మి కుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి సారం గం, కుతాడి రాజయ్య, బొంగోని వీరన్న, దేశిని సదానందం, శ్రీహరి, పిట్టల రమేష్, రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం, రాము, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లలో శ్రీధర్‌బాబు అభివృద్ధి చేయలేదని అనడం హాస్యాస్పదం

**- ఓటమిని ముందే అంగీకరించిన పుట్ట మధూకర్**

**- పుట్ట వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**

ముత్తారం, ప్రభాతవార్త.




మంథని నియోజక వర్గంలో 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఏం అభివృద్ధి చేయలేదని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎంపీ వెంకటేష్ నేత అనడం హాస్యాస్పదమని మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. మంగళవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్రలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ముత్తారం మండలానికి ఎల్లంపల్లి నుంచి 2టిఎంసి నీటిని అందించిన ఘనత శ్రీధర్‌బాబుదేనని అన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లు, రోడ్లు, మోడల్ స్కూల్స్, కాలేజీలు, ఐటిఐ కళాశాలలు తెప్పించిన ఘనత శ్రీధర్‌బాబుదేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయడం వల్ల విలువైన రోడ్లు, లారీలతో ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. బిసి బంధు, దళిత బంధు, గృహ లక్ష్మి లాంటి పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, అర్హులైన వారికి ఇవ్వడం లేదని వారు అన్నారు. ఓటమిని ముందే అంగీకరించిన పుట్ట మధూకర్ ప్రజల్లో సింపతీ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎవరు అభివృద్ధి చేస్తారో... ఎవరు అవినీతి చేస్తారో మంథని నియోజక వర్గ ప్రజలకు బాగా తెలుసునని, రానున్న ఎన్నికల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశం ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెన సంపత్ తదితరులున్నారు.

### రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ నేతల నిరసన

ముత్తారం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ముత్తారం మండలంలో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయడం వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, రోడ్లపై నడవలేని పరిస్థితి ఉందని వారు తెలిపారు. చెడిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్తాం

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలు**

చందుర్తి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చందుర్తి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంతపురి బాలు అన్నారు. మంగళవారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ హైదరాబాద్ తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి గడప గడపకు ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద ఎకరాకు 15వేలు, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వరి పంటకు 500 రూపాయల బోనస్, అధికారంలోకి వచ్చిన వెంటనే ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్ల కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, కావునా ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు.

## 199 మంది గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఆర్‌సిఓఎ క్లబ్‌లో సింగరేణి ఆర్జీ 1 పరిధి జిడికె 1, 2, 2ఎ, 11వ గనులు, జిడికె ఓసిపి 5, తదితర గనులు, డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన 199 మంది గైర్హాజర్ ఉద్యోగులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి డైరెక్టర్ ఆపరేషన్ ఎన్‌వికె శ్రీనివాస్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగం, దాని ఆవశ్యకత తెలియజేశారు. ఉద్యోగులకు సంబంధించి మూడు సంవత్సరాల గైర్హాజరు మస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుంచి తొలగించబడుతారని తెలిపారు. గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపించారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాంమోహన్, ఏజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, యూనియన్ నాయకులు గండ్ర దామోదర్ రావు, సాగర్, రంగు శ్రీను, మెండే శ్రీనివాస్, ఆకుల హరీష్, రవీందర్, రాజు, అధికారులు డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, కిరణ్‌బాబు, డాక్టర్ సుమన్, నరేన్ చక్రవర్తి, బంగారు సారంగపాణి, హనుమంత రావు తదితరులున్నారు.

## టిఎస్‌పిఎస్‌సి బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రూప్ వన్ పరీక్షలు రద్దు అయ్యాయని, వెంటనే టిఎస్‌పిఎస్‌సి బోర్డును ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ అభ్యర్థులందరికీ కూడా లక్ష రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టిఎస్‌పిఎస్‌సి బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని రామగుండం కార్పొరేషన్ ఈస్ట్ ఏరియా డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని, లేని పక్షంలో భవిష్యత్ కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి కృష్ణ కుమార్, మొగిలిచర్ల సురేష్, శివ కుమార్, రాజ్‌కుమార్, కల్పన, లావణ్య, హామీదా, సంధ్యారాణి, కావ్య తదితరులున్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2న పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్‌తో కలిసి యువతకు, మండల ప్రజాప్రతినిధులకు రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముత్తారం మండల యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి, ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## తిమ్మాపూర్‌లో వైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో విష జ్వరాలు ప్రబలడంతో వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ 128వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, తొలి దశ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీర వనిత అని కొనియాడారు. తన కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా భూమి లేని వారికి దొరల నుంచి, జమీందారుల నుంచి భూమిని లాక్కొని పేదలకు పంచి ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం గౌడ్, కుమ్మరి మల్లయ్య, లింగంపల్లి కొండయ్య, సుద్దాల రామచంద్రం, లింగంపల్లి మహేష్, వెంకటి, బాలయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, మహేష్, మల్లయ్య, దేవయ్య, రాములు, మల్లయ్య, నేరెళ్ల అంజయ్య, మార్వాక రాములు, పొలాస ప్రమోద్, కొడగంటి రమేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

రామగిరి-ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు వినాయక మండపాలను దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వల్లా నారాయన రెడ్డి. ఈ సందర్భంగా రాజాపూర్ గ్రామ యూత్ సభ్యులు, ఎస్సీ కాలని, యాదవకాలని, ముదిరాజ్‌కాలని లోని వినాయక మండపాల కమిటి ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన గణపతి మండపంలోని గణనాదున్ని దర్శించుకోని మంథని నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకోని ఉత్సవ కమిటి సభ్యులకు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవక్క, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, యూత్ సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఉత్తమ సహకార సంఘంగా చొప్పదండి సహకార సంఘం

**- జాతీయ స్థాయి అవార్డును స్వీకరించిన చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త: భారతదేశంలోనే 95 వేలకు పైగా ఉన్న సహకార సంఘాల్లో 2021-22 సంవత్సరంలో చొప్పదండి సహకార సంఘం రైతుల అభ్యున్నతికి విశిష్ట కృషి చేసి వారి ఆర్థిక స్వావలంబనకు దోహద పడడంతో పాటు 100 శాతం రుణాలను రికవరి చేసి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చొప్పదండి సింగిల్ విండో భారతదేశంలోనే ఉత్తమ సహకార సంఘంగా ఎంపిక కావడంతో రాజస్థాన్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి శ్రేయగుహ చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డిలకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర కో ఆపరేటివ్ చైర్మెన్ నస్కోప్ చైర్మెన్ కొండూరి రవీందర్‌రావు, మంగిలాల్ దాగా, సీనియర్ కో ఆపరేటర్ లాల్‌చంద్ కటారీయా, కెడిసిసి సిఇఒ సత్యనారాయణరావు, కెడిసిసి బ్యాంకు ఉపాధ్యాక్షులు పింగళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# విజన్ ఉన్న నాయకుడు బోయినిపల్లి వినోద్‌కుమార్

**- జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్ విజన్ ఉన్న నాయకుడని జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో వినోద్‌కుమార్ తన స్వంత ఖర్చులతో గీతా కార్మికుల కోసం పొట్టి తాటి విత్తనాలను బిహార్ రాష్ట్రం నుండి కొనుగోలు చేసి గౌడ కార్మికుల కోసం అందించగా వాటిని కొలిమికుంటలో నాటిన అనంతరం వారు మాట్లాడారు. ఈ విత్తనం కేవలం పదిఫీట్ల వరకు మాత్రమే చెట్టు ఎదుగుదల ఉంటుందని అన్నారు. దీనివల్ల గీతా కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. ఈ సందర్భంగా గీతా కార్మికులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత గౌడ సంఘం అద్యక్షులు పంజాల బోందిగౌడ్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, మల్యాల మహేందర్, కైరి రామకృష్ణగౌడ్, నెరుమట్ల మల్లేశం, చొక్కల్ల తిరుపతి, సత్తు నర్సయ్య, ఎగోలపు రాజు, సత్తు మోహన్, పెరుమాండ్ల వెంకట్రాజం, పంజాల కనుకయ్య, ఎగిల్లపు రాజు, కైరి కర్ణయ్య, పంజాల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధియే ముఖ్యమంత్రి లక్ష్యం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యమని చొప్పదండి సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలం బూర్గుపల్లి, బొమ్మకంటిపల్లికి చెందిన బిజేపి రజక మోర్చ మండల అద్యక్షులు జాగిరపు అంజయ్య, యువ నాయకుడు ఇరుకుల్ల నాగార్జున ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకుల ఆర్థిక అభివృద్దికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. రజకుల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉండాలని కోరారు. మూడోసారి ముఖ్యమంత్రి గా కెసిఆర్‌ను, రెండోసారి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను గెలిపించుకుంటామని రజక సంఘం నాయకులు తెలిపారు.

# చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

చొప్పదండి ప్రభాతవార్త:



వీరవనిత చాకలి ఐలమ్మ సేవలు తెలంగాణ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటా యని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతివేడుకలలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, వార్డు సభ్యులు మాదూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులు కె. శ్రీదర్ రెడ్డి, ఆర్ సుధాకర్, ఎన్. రాజయ్య, టి. లలిత, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు ఎస్. శివాణి, నాయకులు, మహేశుని మల్లేశం, దండెక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో మడేలయ్య గుడివద్ద బూత్కురి కిరణ్ ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే చిత్రపటానికి సర్పంచ్ తాళ్లపల్లి సుజాత, గౌడ సంఘం జిల్లా అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత గౌడ సంఘం అద్యక్షులు పంజాల బోందిగౌడ్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, మల్యాల మహేందర్, కైరి రామకృష్ణగౌడ్, నెరుమట్ల మల్లేశం, చొక్కల్ల తిరుపతి, సత్తు నర్సయ్య, ఎగోలపు రాజు, సత్తు మోహన్, పెరుమాండ్ల వెంకట్రాజం, పంజాల కనుకయ్య, ఎగిల్లపు రాజు, కైరి కర్ణయ్య, పంజాల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎపిఓ వేణు, ఎంపిడివో కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చొప్పదండి వార్త

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- నాయకులు జాగిరపు శ్రీనివాస్ రెడ్డి**

గంగాధర ప్రభాతవార్త:



మగవారితో సమానంగా మహిలలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక అభివృద్దిని సాధించాలని నాయకులు జాగిరపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామ స్వశక్తి విఒ సంఘాలకు 40వేల రూపాయలు విలువైన 30 కుర్చీలు, 2 ఫ్యాన్లు, 1 టేబుల్, 2 స్పీకర్ బాక్సులు విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన శ్రీనివాస్ రెడ్డికి విఒ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కమ్యూనిటి హాల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

రామడుగు ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణులకు కమ్యూనిటి హాల్ మంజూరు చేయాలని మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్యాంపు కార్యాలయంలో నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ సంఘసభ్యులు సమావేశం జరుపుకోవడానికి కమ్యూనిటి హాల్ లేకపోవడం వల్ల ప్రతిసారి అనేక ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు కమిటి హాల్స్ మంజూరు చేసిన విధంగానే తమ సంఘానికి కూడా మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అద్యక్షులు సముద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నారాయణ, సభ్యులు రాజేందర్, సత్యం, రవీందర్, శంకర్, సంతోష్, చందు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో అక్షర హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గుండి గోపాల్‌రావుపేట అక్షర హై స్కూల్ విద్యార్థులు ఈనెల 24న సిద్దిపేటలో జరిగిన నేషనల్ షాటో కాన్, అండర్ 14 కరాటే పోటీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులు లాస్య, శివ చరణ్, వెన్నెల, సాత్విక, శివకుమార్, శశివర్దన్, సౌమ్య, హర్షిత, శ్రీమాన్ తేజ, వివేక్ హర్షవర్దన్‌లను మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై తోట తిరుపతి విద్యార్థిని విద్యార్థులను అభినందించి టోఫ్రీని అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునిందర్, ప్రధానోపాధ్యాయులు రాధ, కరాటే అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# మత్స్యకారుల సంపదతో సంబంధిత అధికారుల చెలగాటం

- సైడ్ వాల్‌ను తీయక కాల్వ తీసిన కాంట్రాక్టర్
- అధికారుల నిర్లక్ష్యంతో వృధాగా పోయిన చెరువు నీరు
- చెరువు నీరు పోవడంతో కొట్టుకుపోయిన మత్స్య సంపద



వేములవాడ, ప్రభాతవార్త.

చెరువులో చేపల వేట సాగిస్తేనే వారి కుటుంబ నావా సాఫీగా సాగుతుంది. సంప్రదాయ చేపల వేట ద్వారా వచ్చే అరకొర ఆదాయంతోనే జానెడు పొట్ట నింపుకుంటారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న వారి బతుకులపై ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోలుకోలేని దెబ్బ తీసింది. వేములవాడ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా మంగళవారం అధికారులు చెరువు సైడ్ వాల్‌లను జరపాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించడంతో పనులు ప్రారంభించారు. పనులు జరుగుతున్న సమయంలో అధికారులు దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది. అలా కాకుండా అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ తెలిసి తెలవని పని తనంతో చెరువు కట్టను తవ్వి కాలువ లాగా తీశారు. దీంతో చెరువులోని నీళ్లన్ని వృధాగా పోవడమే కాకుండా లక్షలాది రూపాయల విలువ చేసే చేపలు వృధాగా పోయాయి. విషయం తెలిసిన మత్స్యకారులు చెరువు దగ్గరకు వెళ్లి చూడటంతో కళ్ల ముందే మత్స్య సంపద కొట్టుకుపోవడంతో లబోదిబో మంటున్నారు. కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని వాపోయారు. దీనంతటికి కారణం సంబంధిత అధికారులే అని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి, వెంటనే అధికారులపై చర్యలు తీసుకొని మత్స్య కారులకు ఆర్థిక నష్టాన్ని అందించాలని గంగపుత్ర సంఘం నాయకులు పంపరి శంకర్, గంగపుత్రులు డిమాండ్ చేశారు.

# రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ ప్రభుత్వ అందుల, బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27ను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ ప్రభుత్వ అందుల, బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విహార యాత్రను చేపట్టారు. అందులో భాగంగా 150 మంది అంధ మరియు బధిర విద్యార్థులతోపాటు ఆశ్రమ పాఠశాల సిబ్బంది వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం పక్కన అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం ఒక్కొక్క సందేశంతో నిర్వహించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఈ సంవత్సరం టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్మెంట్ అనే అంశంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నేటి విహార యాత్రలో మొదటగా ఎలగందుల కోటను సందర్శించి, హెరిటేజ్ వాక్‌ను నిర్వహించుకున్న అనంతరం దక్షిణ కాశీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వర రావుతోపాటు రాష్ట్ర వారసత్వ శాఖ, సహాయ సంచాలకులు నాయిని సాగర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్తలు, ఎ.కిరణ్ కుమార్, గజ్జెల అశోక్, అందుల, బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్స్ కె.నాగలక్ష్మి, భాస్కర్, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో నేడే నిమజ్జనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో నేడు వినాయక నిమజ్జనం జరుగుతుంది. నిమజ్జనానికి గుడి చెరువు ప్రాంగణంలో మున్సిపల్, పోలీసు, రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని వినాయక ఉత్సవాలు జరిగే అన్ని కూడళ్లలో విద్యుత్ లైట్లు అమర్చారు. రోడ్లపై ఉన్న చిన్న చిన్న గుంతలను మట్టితో పూడ్చి వేశారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతంలో బారి కేడ్లు ఏర్పాటు చేశారు. భారీ క్రేన్లను సిద్ధంగా ఉంచారు. నిమజ్జన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**నిమజ్జనానికి భారీ పోలీస్ బందోబస్తు**

నేడు జరిగే వినాయక నిమజ్జన ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్ బందోబస్తు నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు వంద 230కి పైగా విగ్రహాలను నిమజ్జనం ప్రాంతానికి సురక్షితంగా తరలించేందుకు వినాయక మండపాల నిర్వహకులకు రెండు రోజుల ముందుగానే అన్ని జాగ్రత్తలు, సూచనలు చేశారు. నిమజ్జనంలో డీజేలను నిషేధించారు. ఉదయం నుంచి ప్రారంభమయ్యే నిమజ్జన ఉత్సవాలు రాత్రి 10గంటల కల్లా పూర్తయ్యేలా పోలీసులు, కార్యచరణ రూపొందించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరిగేందుకు పట్టణ ప్రజలు, వినాయక మండపాల నిర్వహకులు సహకరించాలని సిఐ కరుణాకర్ కోరారు.



# వైభవంగా రాజన్న వినాయకుడి నిమజ్జనం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. భాద్రపద శుద్ధ ద్వాదశి సందర్భంగా హవనం గావించి 11.15 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. రాత్రి 7గంటల 30 నిమిషాలకు పెద్ద సేవపై ఊరేగింపు చేపట్టి, నవరాత్రులు విశేష పూజలు అందుకున్న గణపతిని ఆలయంలోని ధర్మగుండంలో నిమజ్జనం చేశారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో నెలకొల్పిన వినాయకుడికి మంగళవారం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సింగల్ విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు పెగ్గర్ల రమేష్ రావు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సింగల్ విండో డైరెక్టర్ మొగిలి రవి, నాయకులు చిలువేరి రవి, సల్మాన్ రవీందర్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలి

- ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజలు నేడు గణేష్ నిమజ్జన ఉత్సవ వేడుకలను ఘనంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు సూచించారు. మంగళవారం గణేష్ మండపాలను సందర్శించి, మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద మండపాల నిర్వహకులు, ప్రజలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నిమజ్జన వేడుకల్లో డీజేలను ఉపయోగిస్తే చర్యలుంటాయని, డీజేలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరూ గొడవలు సృష్టించిన కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు.

# గణేష్ మండపం వద్ద కుంకుమ పూజ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు.

# కిష్టంపేటలో కుంకుమ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబీరీ కల్పన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము రమేష్, మురళీ, మహిళలు పాల్గొన్నారు.

# నేడు గంభీరావుపేట మండలంలో మంత్రి కెటిఆర్ పర్యటన

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో మంత్రి కెటిఆర్ బుధవారం పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3.30గంటలకు మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు పంపిణీ, అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. సాయంత్రం 4 గంటలకు గంభీరావుపేట-లింగన్నపేట రోడ్డులో మానేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, సాయంత్రం 4.30 గంటలకు మండల పరిధిలోని లింగన్నపేట, కోళ్లమద్ది డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు మన ఊరు-మన బడిలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, కొత్తపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 5.30 గంటలకు కోళ్లమద్ది డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తారు. అనంతరం నర్మాల గ్రామంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటన పురస్కరించుకుని అధికారులు, నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మంత్రి ప్రశాంత్ రెడ్డి కృషితోనే గిరిజన తండాల అభివృద్ధి

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండలంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక కృషితోనే మానాల గ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి అన్నారు. మంగళవారం రుద్రంగి మండలం బడితండా గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ నాయకులతో కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అభివృద్ధిలో వెనుకబడిన మానాల గ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్లు, ఆసుపత్రి, పాఠశాలలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఉమ్మడి మానాల అభివృద్ధికి కృషి చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా ఉండి రానున్న రోజుల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎంపిటిసి గంగిబాయి, సర్పంచ్ గుగులోతు మాలిబాయి, ఉప సర్పంచ్ మాలోత్ కోటిబాయి, నాయకులు గజన్ లాల్, రాందాస్, అంబహుర్తా, సూబా, రాజు, దువ, దశరథ్, లింబా, పరుశురాం, పంతులు నాయక్, తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ రాజేష్ తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలోని గణేష్ మండలి నిర్వాహకులు, నాయకులు, యువకులతో ఎస్ఐ రాజేష్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జన వేడుకల్లో డిజే సౌండ్ సిస్టం వినియోగించిన వారిపై కేసు నమోదు చేసి డిజే సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుందన్నారు. చెరువుల దగ్గర జాగ్రత్తగా ఉంటూ వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో మద్యం సేవించడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, నాయకులు, పోలీస్ సిబ్బంది, యువకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ 128వ జయంతి వేడుకలు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పోసు తిరుపతి అధ్యక్షతన ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈసి నెంబర్ రుద్రంగి మండల ఇంచార్జీ కట్కూరి రమేష్, దయ్యాల ఉదయ్, మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేష్, వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కాదాస్ మహేందర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సిద్ధాంతాలను నిజం చేయడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యంగా ఆనాటి రజాకార్ల దేశంకు దొరలను భూస్వాముల మీద తిరుగుబాటు చేసిన గొప్ప పోరాట యోధురాలు పోరాటంలో భాగంగా తన కుటుంబాన్ని చాలా నష్టపోవడం జరిగిందని,



తమ కుటుంబం భూస్వాముల దాడులకు గురికావడం జరిగిందని, జైలు పాలు కావడం జరిగిందని అన్నారు. అయినా కూడా ఆగకుండా భూస్వాముల భూములను ప్రజలకు పంపిణీచడం జరిగిందని, భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ మండల బివిఎఫ్ కన్వీనర్ తాళ్ళ గణేష్, నాయకులు కాదాసు అనిల్, లింగాల రవి, లింగాల మోహన్, రాహుల్, సాత్విక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పెరక సంఘం ఉపాధ్యక్షునిగా దుమ్మని లక్ష్మణ్

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ పెరక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మంథనికి చెందిన దుమ్మని లక్ష్మణ్‌ను నియమించినట్లు పెరక సంఘం అధ్యక్షుడు మద్దె లింగయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లోని పెరకసంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రా ష్ట్ర అధ్యక్షుడు దుమ్మని లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుమ్మని లక్ష్మణ్ పెరక సంఘం అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుమ్మని లక్ష్మణ్‌ను రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు మద్దె లింగయ్య, కరీంనగర్ జిల్లా కన్వీనర్ గాండ్ల రాములుతో పాటు రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఆర్పించారు. అదేవిధంగా రజక సామాజిక వర్గానికి చెందిన మాతృమూర్తులకు శాలువకప్పి సన్మానం చేసి పాదాబివందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ రజాకార్ల పటేల్ పట్వారి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోదురాలని అన్నారు. పెత్తందారి వ్యవస్థను రూపుమాపటం కోసం ప్రాణత్యాగం చేసిన వీరవనిత అన్నారు. చాకలి ఐలమ్మ నిజమైన వారసులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, కాంగ్రెస్



నాయకులు మాచిడి రవితేజగౌడ్, ఎరుకల ప్రవీణ్,రావికంటి సతీష్, గోటికార్ కిషన్, ఐటిపాముల సదానందం, ఖాజామొయినొద్దీన్, ఎజాజ్, నాగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్పూర్తితో బహుజనుల్లో చైతన్యం నింపాలి

మంథని - ప్రభాతవార్త

భూస్వాముల దౌర్జన్యాలను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో అందరిలో స్పూర్తిని నింపిన చాకలి ఐలమ్మ స్పూర్తితో బహుజనుల్లో చైతన్యం నింపటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు ఐలమ్మ చూపిన తెగువ స్పూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, బిఆర్ఎస నాయకులు డిగంబర్, ఖలీల్, ఇరాన్, ఆసిఫ్, రజక సంఘం నాయకులు పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి శంకర్, కొల్లూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా మున్సిపల్ కార్మికుల సంఘీభావర్యాలీ

మంథని - ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగులుచేస్తున్న సమ్మెకు మంగళవారం మున్సిపల్ కార్మికులు సంఘీబావంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి సంఘీభావంగా ర్యాలీగా వెళ్లిన మున్సిపల్ కార్మికులు అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరానికి చేరుకుని వారి మద్దతు పలికారు. అనంతరం ర్యాలీగా వెళ్లి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో కార్మికులకు సమ్మెచేసే హక్కు ఉందన్నారు. దీనిలో భాగంగా అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సమ్మెహక్కును కాలరాస్తుందన్నారు. ఈవిషయంలో ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు రవి, మున్సిపల్ కార్మికులు గడిపెల్లి మల్లేష్; చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, అంగన్‌వాడీ ఉద్యోగులు సుగుణ,సులోచన, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## మంథని గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జన కార్యక్రమానికి గాను మంథని గణేష్ ఉత్సవ సమితి కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, అధ్యక్షునిగా మిరాల సాగర్‌యాదవ్, ఉపాధ్యక్షునిగా కొత్త శ్రీనివాస్‌గుప్త, బెల్లంకొండ ప్రకాష్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా రామగుడు మారుతీరావు, కార్యదర్శిగా ఇల్లెందుల కిషోర్, సహాయకార్యదర్శిగా రేపాల ఉమాదేవి, కోశాధికారిగా పోతరవేణి క్రాంతికుమార్, సహాయకోశాధికారిగా మోదుపురం విజయ్‌కుమార్, గౌరవ సలహాదారునిగా మేడగోని రాజమౌళిగౌడ్, కార్యవర్గసభ్యులుగా రాచకొండ సురేష్, నామని నగేష్, పందుల వివేక్, బడికెల రాజశేఖర్, ఎడ్ల శివలను నియమించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై కిరణ్, మున్సిపల్ కమీషనర్ సతీష్, ఎక్సైజ్ సిఐ గురువయ్య, ఫైర్ అధికారి సదానందం పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎంపిపి కొండ శంకర్ శాలువలతో సన్మానించారు.

# సూరారంలో కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర

ఎండపల్లి,ప్రభాతవార్త :

ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ యాత్రకు సూరారం గ్రామ ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మహిళలు మంగళహారతులు పట్టి బతుకమ్మ కోలాటాలతో నుదుటికి తిలకం దిద్ది స్వాగతం పలుకుతూ చిన్నా పెద్దా తేడా లేకుండా భారీగా జనం తరలివచ్చారు. సూరారం పుర వీధుల్లో మంత్రి పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి ప్రజల ఆశీర్వాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండారి లచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్, ఎండపల్లి, వెల్గటూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలను జరుపుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ప్రజలకు సూచించారు. విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, బాణా సంచా కాల్చడం చేయవద్దని సూచించారు. ఉరేగింపు సమయంలో ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు (డీజే)లను వాడకూడదని తెలిపారు. పందిళ్ల వద్ద ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా, మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వహకులు బాధ్యతలు వహించాలని అన్నారు. విగ్రహ ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదని, నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం, రూట్ ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా రద్దీని నివారించేందుకు భద్రత కోసం తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు, కార్యనిర్వహకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

## గణనాథునికి 108 నైవేద్యాల సమర్పణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అల్లూరు రోడ్డు నెంబర్ 1 వద్ద నెలకొల్పిన గణనాథుని వద్ద మహిళా భక్తుల ఆధ్వర్యంలో 108 ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. జయ జయ గణపతి అధ్యక్షురాలు సుంకరి శారద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామివారికి నైవేద్యాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వంగరి లక్ష్మి, కాడారి లక్ష్మి, చవ్వ బాలమణి, దేవనపల్లి స్వప్న, కొంద్రా మాధవి, సబ్బని సరోజన, గాజుల లావణ్య, బంగారి సరిత, పిల్లల మర్రి సరిత, భాగ్యలక్ష్మి, అశ్విని, కమిటీ సభ్యులు దేవనపల్లి సురేందర్, బంగారి శివ, చక్రపాణి, కోంద్ర సత్యనారాయణ, కుమార్, ప్రసాద్, భాస్కర్ తదితరులున్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలి

రామగిరి-ప్రభాతవార్త

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా మంథనిలోని గోదావరి ఘాట్ వద్ద నిమజ్జన కార్యక్రమాలు పోలీస్ బందోబస్తు నడుమ జరుగుతుందని రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్ అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని డీజే నిర్వాహకులను సత్ప్రవర్తన కొరకు మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. కాబట్టి ఎవరైనా వేరే చోట నుండి డిజే లను తీసుకోని వచ్చి శోభయాత్ర చేసినట్లయితే సంబందిత గణేష్ మండపాల నిర్వాహకుల మీద కేసు నమోదు చేయడమే కాకుండా డీజేలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కావునా గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను ఎలాంటి గొడవ లేకుండా జరుపుకోవాలని పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## రుణమాఫీ చెక్కులు అందజేసిన చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్యాక్స్ చైర్మన్ అధ్యక్షుడు వెంకట మాధవరావు చేతుల మీదుగా రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వరకు చందోళి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ పరిధిలో 216 మంది రైతులకు రూ.1.42 కోట్లు రుణమాఫీ అయ్యాయని, అందులో 62 మందికి ఈరోజు రూ.21.15 లక్షలు రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు అలిశెట్టి రవి, నక్క కొమురయ్య, ముస్కు రాంరెడ్డి, గోవిందుల వెంక య్య, లక్ష్మయ్య, సిఈవో ఎండి హఫీజ్, రైతులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజారాంపెల్లి మాల కుల సంఘ భవనానికి రూ.5 లక్షలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం, రాజారాంపెల్లి మాలకుల సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు విడుదల అయ్యాయి. ఈ మేరకు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాంఘీక శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆ కుల సంఘ నేతలకు ప్రొసిడింగ్ కాపీని అందించారు. మాల కుల సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ పోరాట వీర వనిత చాకలి అయిలమ్మ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ పోరాట వీర వనిత చాకలి అయిలమ్మ అని కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి అయిలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని చాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. బహుజన ఆత్మ గౌరవానికి చాకలి అయిలమ్మ ప్రతీక అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అయిలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల్లో భాగంగా ఆమె సేవలను వారు స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అయిలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం, తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్, వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్, అర్జున్, రజక సంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్, మైసయ్య, ఆనంద్, రాజేశం, దీపక్, మధురయ్య, అంజయ్య, శ్రీనివాస్, సంతోష్, శివ, కృష్ణ తదితరులున్నారు.



# మంథని వార్త

## అసరా పెన్షన్‌దారులకు ఐడి కార్డుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

పట్టణంలోని కావేరి పంక్షన్‌హాల్‌లో మాదాపూర్, కల్లూర్, నాగులపేట, సంగెం, సర్పరాజ్‌పూర్, మండంలోని మోహన్‌రావుపేట శ్రీరామ పంక్షన్‌హాల్ చిన్నమెట్‌ప ల్లి, మో హన్‌రావుపేట , వెంకటాపూర్, గుమ్లాపూర్, గ్రామాల్లోని అసరా పెన్షన్‌దారులకు ఐడి కార్డులను కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అందజేశారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబొయే ఎన్నికల్లో నాపై చూపిన ప్రేమను కోరుట్ల బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌పై చూపాలన్నారు. అన్నం పెట్టే పెద్దకొడుకు సీఎం కెసీఆర్‌ను మర్చిపోకండని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. నియోజకవర్గ గ్రామాల్లో అన్ని సంఘాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామన్నారు. 2018 వరకు పీఎఫ్ ఉన్న వారందరికి దసర నుండి అమలవుతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ప్రమాద భీమా ఇచ్చే మన రాష్ట్రం ఒక్కటేనని పేదవాల్లు పేద్దోలు అయనప్పుడే బంగారు తెంలగాణ అని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, సర్పంచుల, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

గంభీరావుపేట ప్రభాతవార్త:



తెలంగాణ వీరనారి, విప్లవమూర్తి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి పటువురు పూలమాలలు వేసి ఆమే చేసిన సేవలను కొనియాడారు. ఆమే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ వంగ కురుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెసె డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, మండల రజక సంఘం అధ్యక్షుడు గుండారం మహేందర్, ప్రధాన కార్యదర్శి గూడెపు రవి, గుండారం మధుసుధన్, గ్రామ రజక సంఘం అధ్యక్షుడు ధీటి క్షపతి, ఉపాధ్యక్షుడు కర్రోల్ల పోచయ్య, గూడెపు రాజు, రాములు, దేవయ్య, నర్వయ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, గంద్యాడపు రాజు, సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మండల రజక సంఘ కార్యవర్గ ఎన్నిక

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల రజక సంఘం కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒడ్నాల సాగర్, ఉపాధ్యాక్షులుగా దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్స య్య, కోశాధికారిగా మొగిలి రమేష్, ముఖ్య సలహాదారులుగా మొగిలి నర్స య్య, కార్యవర్గ సభ్యులుగా మహేష, చిరంజీవి, కనకయ్య, గంగ మల్లయ్య , మల్లేశం, బాలు, శంకం య్య, మ ల్లేశం, లక్ష్మరాజంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# తెలంగాణ చైతన్యానికి, పోరాటానికి చాకలి ఐలమ్మ ప్రతీక

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- కలెక్టరేట్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ సాయుద పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఆర్‌డిఓలు ఆనంద్ కుమార్, మదుసూదన్ జిల్లా రజక సంఘాల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుద పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్పూర్తి దాయకమని కొనియాడారు. నాటి కాలంలోనే తన హక్కుల సాదన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, జిల్లా పౌర సంబందాల అధికారి మామిండ్ల దశరథం, రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే స్వస్థత చేకూరుతుంది

**- స్వచ్ఛతను సొంతం చేసుకుందాం - ఎలగందల ఖిల్లాలో శ్రమధానం**

**- జిల్లా కలెక్టర్ డా.బీ.గోపి**



**కరీంనగర్, ప్రభాతవార్త :** స్వచ్ఛతతోనే స్వస్థత చేకూరుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ సొంతం చేసుకుని నిరంతరం పాటించాలని జిల్లా కలెక్టర్ డా.బీ.గోపి పిలుపునిచ్చారు. స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలోని ఎలగందుల చారిత్రాక కట్టడం ఖిల ఆవరణలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయితో కలిసి శ్రమధానం, మానవహారం, ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈస ందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల, జిల్లా అధికారులను కలెక్టర్ ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ .. స్వచ్ఛత హీ సేవా లాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహణ పెంచుకుని, ప్రతినిత్యం పాటించాలని సూచించారు. ఎలగందల్‌లో ఆదర్శంగా చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద, వనాలు జిల్లాకు ఆదర్శమని కొనియాడారు. పచ్చదనంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, సేంద్రియ ఎరువును పరిశీలించి, పల్లె ప్రకృతి వనంలో చేసిన పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ఖిలా పైకి ఎక్కి వివిధ స్థలాలను పరిశీలించి ఇక్కడ గతంలో ఉన్న లైటింగ్, మ్యూజిక్, వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి తగు చర్యలను గైకొంటామని తెలిపారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీసీఈవో పవన్‌కుమార్, జిల్లా టూరిజం అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎద్దండి షర్మిల-ప్రకాష్, ఎంపీటీసీ మంద రమేష్, మార్కెట్ చైర్మన్ రోడ్డవేణి మధు, అదనపు డీఆర్‌డీవోలు సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, డీపీఎంలు రమణ, ప్రవీణ్, శ్రీనివాస్, స్వచ్ఛభారత్ - యూనిసెఫ్ టీం సభ్యులు కిషన్‌స్వామి, రమేష్, వేణుప్రసాద్, కళ్యాణి, రవీందర్, వెంకటేష్, ఎంపీవో శ్రీనివాస్, ఉపసర్పంచ్ బోనాల నరేష్, వార్డు సభ్యులు, ప్రజలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## పోలీసు కమీషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ .. చాకలి ఐలమ్మగా పిలువబడే చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, విసునూరు దేశ్‌ముఖ్ అయిన రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా భూ పోరాటం చేసిన గొప్ప యోధురాలని పేర్కొన్నారు. ఆ కాలంలో పీడిత ప్రజల కోసం ఆమె పోరాటం చేసిందని అన్నారు. సామాజిక ఆధునిక పరిణామం కోసం నాంది పలికిన ధైర్యశాలి అని అన్నారు. 2022వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు సీ.రాజు(పరిపాలన), ఎ.లక్ష్మీనారాయణ (శాంతిభద్రతలు), ఏ.వో.మునిరామయ్య, ఏసీపీ ఏ.ఆర్ సీ.ప్రసాద్, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ ఇన్స్‌పెక్టర్, ఐటీ సెల్ ఇంచార్జ్ జే.సరిలాల్, ఆర్‌ఐలు సురేష్, రజినీకాంత్, కుమారస్వామి, శేఖర్‌బాబు, శ్రీదర్‌రెడ్డి, సీపీవో కార్యాలయ సెక్షన్స్‌కు చెందిన సూపరింటెండెంట్‌లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహద పడుతాయి






**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - చందుర్తి నుంచి రుద్రంగి వరకు 36 సిసి కెమరాల ఏర్పాటు**

**చందుర్తి, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు సిసి కెమరాలు ఎంతగానో దోహద పడుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సింగరేణి సహకారంతో ఏర్పాటు చేసిన 36 సిసి కెమరాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సిసి కెమరా 100 మంది పోలీస్‌లతో సమానమని అన్నారు. రుద్రండి మండల కేంద్రం మానాల క్రాస్ రోడ్డు నుంచి చందుర్తి మండలం మూడపల్లి గ్రామం వరకు సిసి కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిసి కెమరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించ వచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి అన్ని గ్రామాల్లో విధిగా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సిసి కెమరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివరించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒక వేళ దొంగతనం జరిగినా సిసి కెమరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. నిఘా నేత్రాల నీడలో నేరాల నియంత్రణపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. సిసి కెమరాలు ఉండటం వల్ల నేరం చేయడానికి నేరస్తులు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారని తెలిపారు. ఎక్కడ నేరం చేసిన సిసి కెమరాల ద్వారా నేరస్తులను గుర్తు పట్టవచ్చని అన్నారు. ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పని చేయడం జరుగుతుందని అన్నారు. సిసి కెమరాలు ఉంటే గ్రామాలలో, కాలనీలలో ప్రజలకు రక్షణగా 24/7 పని చేస్తాయని తెలటిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధులు అంకిత భావంతో నిర్వర్తించాలి

**- వేములవాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**వేములవాడ, ప్రభాతవార్త:** పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ మంగళవారం వేములవాడ డిఎస్‌పి కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. సబ్ డివిజనల్ పరిధిలోనమోదు అయిన కేసుల వివరాలు, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో కేసుల, గ్రేవ్ కేసులలో, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేసి, సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్‌లలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు, రికార్డ్స్, సిడి ఫైల్స్‌ను, ఫంక్షనల్ వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్‌లో అమలవుతున్న 5ఎస్ తీరును పరిశీలించి, నమోదు అయిన కేసులల్లో ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసుల్లో శిక్షల శాతం పెంచాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది విధులల్లో అలసత్వం వహించకూడదని, పోలీసులు అంకిత భావంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. విలేజీ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తరుచూ పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్‌లో పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌లు నిర్వహించాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్‌లు, రౌడీ షీటరల్పై నిఘాను ఉంచాలని అన్నారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 823 గణేష్ విగ్రహాలున్నాయని, వేములవాడ పట్టణ పరిధిలో 180 వరకు గణేష్ విగ్రహాలున్నాయని, బుధవారం రోజున జరిగే గణేష్ శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సిబ్బందికి కేటాయించిన గణేష్ మండపాలను సందర్శించి, గణేష్ మండపాల నిర్వహకులతో మాట్లాడి బుధవారం రోజున మధ్యాహ్నం 2గంటల వరకు గణేష్ శోభాయాత్ర మొదలై రాత్రి 12గంటల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గణేష్ శోభాయాత్రలో డిజెలకు అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా డిజెలు వినియోగించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో వేములవాడ టౌన్ పోలీసులు అమోఘంగా పని చేస్తున్నారని కొనియాడారు. వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, పట్టణ సిఐ కరుణాకర్, సిఐలు కృష్ణ కుమార్, కిరణ్, ఎస్ఐలు రమేష్, ప్రశాంత్, దిలీప్, సిబ్బంది ఉన్నారు.

## సకాలంలో రేషన్ షాపులకు బియ్యం తరలింపు చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సకాలంలో ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాధారణ తనిఖీలలో భాగంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. సుల్తానాబాద్ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఉన్న బియ్యం స్టాక్ వివరాలు, రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రేషన్ షాపులకు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి బియ్యం సకాలంలో తరలింపు జరిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ శంకర్ తదితరులున్నారు.

